నీలగిరి నిత్యపద్యం

ఆటవెలది

కష్టసుఖములెల్ల కలుగుట తప్పదు
మనిషిజీవితమున మంచిచెడులు
సాగిపొమ్ము వాని సమముగా భావించి
భవితయంత నీకు బాగుబాగు

మీ
విజయప్రసాద్ నలుమాసు
తెలుగు బోధకులు,కవి



RNI - TELTEL/2023/87644

# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక



**విలేకరులు కావలెను**

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా
WHATS APP నంబర్:-
9705770909 సంప్రదించండి.



సంచిక : 164 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | గురువారం | 11-9-2025 పేజీలు -8 | వెల: రూ. 5.00




## భారత్, అమెరికా క్లోజ్ ఫ్రెండ్స్..

- ట్రంప్ పోస్టుపై ప్రధాని మోదీ రియాక్షన్
- వాణిజ్య అడ్డంకులను తొలగించేందుకు ప్రధాని మోదీతో మాట్లాడేందుకు ఎదురుచూస్తున్నానని వెల్లడి

న్యూఢిల్లీ,
భారత్, అమెరికా వాణిజ్య అడ్డంకుల తొలగింపులో భాగంగా కీలక పరిణామం చోటు చేసుకుంది. వాణిజ్య అడ్డంకులను తొలగించేందుకు ప్రధాని మోదీతో మాట్లాడేందుకు ఎదురుచూస్తున్నానని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. దీనికి ప్రధాని మోదీ కూడా సానుకూలంగా స్పందించారు. తాను కూడా ట్రంప్‌తో మాట్లాడేందుకు సిద్ధంగా ఉన్నానని ప్రకటించారు.భారత్‌పై అదనపు సుంకాలు విధిస్తుండటంతో అమెరికాతో వాణిజ్య సంబంధాలు బీటలు వారాయి. ఈ నేపథ్యంలోనే ఆ వాణిజ్య అడ్డంకులను తొలగించేందుకు ట్రంప్ ముందుకొచ్చారు. తన ట్రూత్ సోషల్‌లో స్పందించిన ఆయన.. భారత్, అమెరికా మధ్యవ ఆణిజ్య అడ్డకుంలను తొలగించుకునేందుకు చర్చలు -మిగతా 2 లో



# హైదరాబాద్‌లో ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టాలి

|రాజ్‌నాథ్ సింగ్‌తో కీలక భేటీలో పలు ప్రాజెక్టులపై చర్చ |

- అత్యవసరంగా స్కైవేలు, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం
- మెహిదీపట్నం వద్ద స్కైవాక్ ప్రాజెక్ట్
- రాజీవ్ రహదారిలో ఔటర్ వరకు ఆరులేన్ల విస్తరణ
- లంగర్‌హౌజ్‌లో గాంధీ సర్కిల్ ఆఫ్ యూనిటీ నిర్మాణం
- రక్షణశాఖ భూములు బదిలీ చేయాలని కోరిన సీఎం రేవంత్
- చాకలి ఐలమ్మకు ఘనంగా నివాళి



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 10(నీలగిరి ఎక్స్ ప్రెస్)
ఢిల్లీ పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో భేటీ అయ్యారు. కంటోన్మెంట్‌లో రహదారి విస్తరణ, రక్షణశాఖ భూముల బదలాయింపుపై చర్చించారు. ఈ సమావేశంలో రాష్ట్రాష్టానికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు. ముఖ్యంగా, తెలంగాణలో ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన రక్షణ శాఖ భూములను బదలాయించాలని సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్‌లోని ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి స్కైవేలు, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం అత్యవసరం అని ముఖ్యమంత్రి వివరించారు. ఈ ప్రాజెక్టుల నిర్మాణానికి రక్షణ శాఖ ఆధీనంలో ఉన్న భూములను రాష్ట్రానికి బదిలీ చేయాలని -మిగతా 2 లో



## జూబ్లీహిల్స్ నుంచే బీఆర్ఎస్ జైత్రయాత్ర

- జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో భారీ మెజార్టీతో పార్టీని గెలిపించడమే గోపీనాథ్‌కు సరైన నివాళి
- సమీక్ష సమావేశంలో కేటీఆర్ వెల్లడి

హైదరాబాద్, సెప్టెంబర్ 10(నీలగిరి ఎక్స్ ప్రెస్)
అక్టోబర్ చివరి వారం లేదా నవంబర్ మొదటి వారంలో జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఉంటుందని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. జూబ్లీహిల్స్ నుంచి భారత రాష్ట్ర సమితి జైత్రయాత్ర మళ్లీ ప్రారంభం కావాలని కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో జూబ్లీహిల్స్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి గంగుల కమలాకర్, దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ సతీమణి సునీత పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీ–ఆర్ మాట్లాడుతూ.. మాగంటి సునీతకు అందరి ఆశీస్సులు ఉంటాయని ఆశిస్తున్నామన్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో భారీ మెజార్టీతో పార్టీని గెలిపించడమే గోపీనాథ్‌కు -మిగతా 2 లో



## 12న ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ పదవీ ప్రమాణం

- రాష్ట్రపతి భవన్‌లో ప్రమాణం చేయించనున్న ముర్ము

న్యూఢిల్లీ,
ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఘన విజయం సాధించిన సీపీ రాధాకృష్ణన్ బాధ్యతలు చేపట్టేందుకు ముహూర్తం ఖరారు అయిందని తెలుస్తోంది. ఈనెల 12వ తేదీన సీపీ రాధాకృష్ణన్ 15వ భారత ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టనున్నారు. ఉపరాష్ట్రపతి చేత భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రమాణ స్వీకారం చేయించనున్నారు. అందుకోసం రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాట్లు- చురుగ్గా కొనసాగుతున్నాయి. భారత ఉపరాష్ట్రపతి పదవికి జగదీప్ దన్‌ఖడ్ రాజీనామా చేశారు. దీంతో ఉపరాష్ట్రపతి ఎన్నిక అనివార్యమైంది. ఆ క్రమంలో ఎన్డీయే భాగస్వామ్య పక్షాల అభ్యర్థిగా మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌ను రంగలోకి దింపారు. అలాగే ప్రతిపక్ష ఇండి కూటమి అభ్యర్థిగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి బి.సుదర్శన్ రెడ్డిని బరిలో దింపారు. సెప్టెంబర్ 9వ తేదీన జరిగిన -మిగతా 2 లో



## ఆర్మీ గుప్పట్లోకి నేపాల్ పాలన

- రాజ్యాంగాన్ని తిరగరాయాలంటున్న జెన్‌జడ్
- సరిహద్దుల్లో భద్రత కట్టుదిట్టం చేసిన భారత్

ఖాట్మండ్
హిమాలయ హిందూ దేశం ఆర్మీ చేతుల్లోకి వెళ్లింది. ఆర్మీ కంట్రోల్ చేసేందుకు అధికారాన్ని తన చేతుల్లోకి తీసుకుంది. జెన్‌జడ్ ఆగ్రహంతో అల్లకల్లోలమైన నేపాల్‌లో పరిస్థితులను అదుపులోకి తీసుకువచ్చేందుకు ఆ దేశ ఆర్మీ రంగంలోకి దిగింది. కర్ఫ్యూ ప్రకటించింది. మరోవైపు, నేపాల్ అధ్యక్షుడు రామచంద్ర పాడెల్నిరసనకారుల బృందంతో సమావేశం కానున్నారు. ఈ నేపథ్యంలో యువ ఆందోళనకారులు తమ డిమాండ్లను వెల్లడించారు. రాజ్యాంగాన్ని తిరిగిరాయాలని డిమాండ్ చేశారు. ఈ యువతరంగం నేపాల్ పాలనలో సమూల మార్పులు ఆశిస్తోంది. దానికి తగ్గట్టుగా కొన్ని డిమాండ్లను ముందుంచింది. ఈ ఉద్యమం ఒక పార్టీ, ఒక వ్యక్తి కోసం కాదు. మొత్తం ఒక జనరేషన్, దేశ భవిష్యత్తు కోసం. కొత్త రాజకీయ వ్యవస్థ ఆధారంగానే శాంతి నెలకొంటుంది. అధ్యక్షుడు, నేపాల్ సైన్యం మా ప్రతిపాదనలను సానుకూలంగా అమలుచేస్తుందని భావిస్తున్నామని ఓ ప్రకటనలో వారు -మిగతా 2 లో

## ప్రజాస్వామ్యం పట్ల ఆ ఇద్దరికీ గౌరవం లేదు

**మోడీ, అమిత్ షాలపై ఖర్గే విమర్శలు**



గాంధీనగర్ సెప్టెంబర్ 10(నీలగిరి ఎక్స్ ప్రెస్)
భారత రాజ్యాంగాన్ని గానీ, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలనే ఉద్దేశం మోడీ, అమిత్‌షాలకు లేదని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శించారు. ఈ మేరకు ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షాలపై ఖర్గే తీవ్ర వ్యాఖ్యలు చేశారు. బుధవారం ఖర్గే గుజరాత్‌లోని జునాగఢ్‌కి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'ప్రతిపక్షాల ప్రధాన లక్ష్యం ప్రజాస్వామ్యం, రాజ్యాంగాన్ని కాపాడడటమే. ప్రజాస్వామ్యంలో -మిగతా 2 లో



## అవినీతి సొమ్మును కక్కిస్తాం

- రాజకీయ కక్షసాధింపులకు తావు లేదు
- మీడియాతో మంత్రి కోమటిరెడ్డి

నల్గొండ, సెప్టెంబర్ 10(నీలగిరి ఎక్స్ ప్రెస్)
కాళేశ్వరం ప్రాజెక్టు, ఈ కారు రేస్, ధరణిలో దోచుకున్న సొమ్మునంతా కక్కిస్తాం... పేదలకు అందిస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. అవినీతి సొమ్మును రాబడతామని అన్నారు. బిఆర్ఎస్ నేతలు అవినీతిలో రాజ్యమేలారని మండిపడ్డారు. ఈ మేరకు ఆయన బుధవారం మిడియాతో మాట్లాడారు.. పక్క రాష్ట్రంలో మాజీ మంత్రులు ఎంపీ, ఎమ్మెల్యేలు అరెస్ట్ అవుతున్నారని తెలిపారు. ఇక్కడ అరెస్టులు లేవని పేర్కొన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని పూర్తిగా ఖూనీ చేసింని ఆరోపించారు. రాజకీయ కక్ష -మిగతా 2 లో

## పొరుగుదేశాల్లో ఏం జరుగుతందో చూడండి

- అందుకే మన రాజ్యాంగం పట్ల మేం గర్విస్తున్నాం
- గవర్నర్ల కేసు సందర్భంగా చీఫ్ జస్టిస్ ఆసక్తికర వ్యాఖ్య



2 లో

# బీజేపీని నాశనం చేసే కుట్రలు

**రాష్ట్ర కార్యవర్గంలో కిషన్ రెడ్డి అనుచరులు**

- పార్టీ పెద్దల ఆశీర్వాదం ఎప్పుడు తనకే
- ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసేది లేదన్న రాజాసింగ్



హైదరాబాద్, సెప్టెంబర్ 10(నీలగిరి ఎక్స్ ప్రెస్)
బీజేపీని సర్వనాశనం చేయడానికి కుట్రలు జరుగుతున్నాయని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ ఆరోపించారు. అసలైన కార్యకర్తలకు అన్యాయం జరుగుతోందన్నారు. పార్టీ కోసం కష్టపడ్డ వారికి అన్యాయం జరుగుతోందన్నారు. పార్టీలో నా మనిషి, నీ మనిషి అనే రాజకీయం నడుస్తోందని వ్యాఖ్యానించారు. కొత్త కమిటీలో 12 మంది ఒకే పార్లమెంటు సెగ్మెంట్ వాళ్లు ఉన్నారని చెప్పారు రాజాసింగ్. రాష్ట్ర కమిటీని కిషన్ రెడ్డి వేశారా? లేక రామచందర్ రావు వేశారా అని ప్రశ్నించారు. రామచందర్ రావు మంచి వ్యక్తే కానీ..రబ్బర్ స్టాంప్ అని అన్నారు. ఈ ప్లానింగ్ అంతా కిషన్ రెడ్డిదేనని విమర్శించారు. -మిగతా 2 లో

## సోషల్ వెల్ఫేర్ లో విద్యార్థుల హాజరు పట్టిక పై నూతన ఒరవడి ...

- హాజరు పట్టికపై ముఖ గుర్తింపు సిస్టం (ఎఫ్ ఆర్ ఎస్) ....
- పైలెట్ ప్రాజెక్ట్ గా దర్గా హాస్టల్...
- సమీక్ష నిర్వహించిన కమిషనర్ ఎన్.క్షితిజ...



హైదరాబాద్, సెప్టెంబర్ 10(నీలగిరి ఎక్స్ ప్రెస్)
షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖలో హాజరు పట్టికలో నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారు. ఫేస్ రికగ్నైజేషన్ సిస్టం (ఎఫ్ ఆర్ ఎస్) యాప్ అమలుతో ను రంగారెడ్డి జిల్లాలోని దర్గా హాస్టల్ ను పైలట్ ప్రాజెక్ట్ గా తీసుకోవడం జరిగింది. ఈ మేరకు మాసాబ్ ట్యాంకులోని డిఎస్ ఎస్ భవన్ లో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ కమిషనర్ ఎన్.క్షితిజ మేడం ఆధ్వర్యంలో ఫేస్ రికగ్నైజేషన్ సిస్టం అమలు తీరుపై వర్క్ షాప్ జరిగింది. అడిషనల్ డైరెక్టర్ సి.శ్రీధర్, జాయింట్ డైరెక్టర్ బి.శ్రీనివాస్ రెడ్డి తదితరులు సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పైలట్ ప్రాజెక్ట్ దర్గా హాస్టల్ విద్యార్థుల హాజరు పట్టిక అమలు తీరు తెన్నులపై సెంటర్ ఫర్ గుడ్ -మిగతా 2 లో

## భారత్, అమెరికా క్లోజ్ ఫ్రెండ్స్..

(మొదటి తరువాయి)

కొనసాగిస్తున్నామని ప్రకటించడానికి సంతోషిస్తున్నానని తెలిపారు. రాబోయే రోజుల్లో తన స్నేహితుడు, భారత ప్రధాని మోదీతో మాట్లాడేందుకు ఎదురుచూస్తున్నానని పేర్కొన్నారు. ఇరు దేశాల మధ్య జరిగే వాణిజ్య చర్చలకు విజయవంతమైన ముగింపు పలికేందుకు ఎటువంటి ఇబ్బంది ఉండదని అనుకుంటున్నానని తెలిపారు. భారత్‌తో వాణిజ్య చర్చల గురించి ట్రంప్ చేసిన పోస్టుపై ప్రధాని మోదీ సానుకూలంగా స్పందించారు. భారత్, అమెరికా క్లోజ్ ఫ్రెండ్స్, సహజ భాగస్వాములని మోదీ తెలిపారు. ఇరుదేశాల మధ్య వాణిజ్య అడ్డంకులు తొందరలోనే తొలగిపోతాయని ధీమా వ్యక్తం చేశారు. తమ మధ్య సంబంధం మరింత బలపడతుందని ఆశించారు. భారత్, అమెరికా మధ్య వాణిజ్య అడ్డంకులను తొలగించడంలో భాగంగా తన స్నేహితుడు భారత ప్రధాని మోదీతో మాట్లాడేందుకు ఆసక్తిగా ఎదరుచూస్తున్నానని ప్రకటించారు. రెండు దేశాల భవిష్యత్తు కోసం కలిసి పనిచేస్తామని ప్రకటించారు.

## 12న ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ పదవీ ప్రమాణం

(మొదటి తరువాయి)

ఈ ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ 148 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. రాధాకృష్ణన్‌కు 452 ఓట్లు రాగా. జస్టిస్ సుదర్శన్ రెడ్డికి 300 ఓట్లు- పోలయ్యాయి. ఇక బీఆర్ఎస్, బీజేడీ, ఎస్ఎల్‌డీలు ఈ ఎన్నికలకు దూరంగా ఉన్నాయి. మరోవైపు మహారాష్ట్ర గవర్నర్ పదవికి సీపీ రాధాకృష్ణన్ రాజీనామా చేయనున్నట్లు తెలుస్తోంది.

## జూబ్లీహిల్స్ నుంచే బీఆర్ఎస్ జైత్రయాత్ర

(మొదటి తరువాయి)

సరైన నివాళి అని పేర్కొన్నారు. ఓటుకు రూ.5 వేలు పంచితే గెలుస్తామని కాంగ్రెస్ నేతలు అనుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేదని విమర్శించారు. సీఎం సోదరుడు చెరువులో ఇళ్లు కట్టినా హైడ్రా వెళ్లదని.. కానీ పేదల బస్తీలకు వెళ్లి ఇళ్లు కూలగొడతారని విమర్శించారు. ఉపఎన్నిక కోసం సర్వేలు చేయిస్తున్నాం.. నియోజకవర్గంలో పార్టీ పరిస్థితి బాగుంది. కొన్ని బస్తీల్లో వెనకంజలో ఉన్నాం. అందరూ కలిసికట్టుగా పనిచేసి పార్టీ గెలుపు కోసం కృషి చేయాలి. ఓటర్ల జాబితాలో దొంగ ఓట్లు ఉంటే తొలగించాలి.. లేనివారివి చేర్చాలి. ఓటు- వేయకపోతే సంక్షేమ పథకాలు బంద్ చేస్తామని.. ఇళ్లు కూలుస్తామని అంటారు. పేదలకు ఇవ్వడానికి డబ్బులు లేవు కానీ మూసీ ప్రాజెక్టుకు డబ్బులు ఉన్నాయట. కేసీఆర్ మళ్లీ సీఎం కావాలంటే జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో సత్తా చూపాలి. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒక్క మైనార్టీ మంత్రి కూడా లేరు. మాగంటి గోపీనాథ్‌లాగే తనకూ అండగా నిలవాలని కార్యకర్తలను ఆయన సతీమణి సునీత కోరారు. గోపీనాథ్ ఆశయాలను నెరవేర్చేందుకు అందరమూ కలిసి పనిచేద్దామన్నారు. భారత రాష్ట్ర సమితిలో కష్టపడే కార్యకర్తలకు గుర్తింపు ఉందని మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో పార్టీని భారీ మెజార్టీతో గెలిపిస్తామని చెప్పారు.

## ఆర్మీ గుప్పట్లోకి నేపాల్ పాలన

(మొదటి తరువాయి)

పేర్కొన్నారు. ప్రస్తుత రాజ్యాంగాన్ని తిరిగి రాయాలని, మూడు దశాబ్దాలుగా రాజకీయ పార్టీలు సాగించిన అవినీతిపై దర్యాప్తు జరపాలని కోరుతున్నారు. అలాగే ఈ ఆందోళనల్లో ప్రాణాలు కోల్పోయిన వారిని అమరులుగా ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నారు. నిరుద్యోగాన్ని పారదోలేందుకు, వలసలు అరికట్టేందుకు, సామాజిక అన్యాయాన్ని పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. వీరి బృందం ఆర్మీ ప్రతినిధులతో కలిసి అధ్యక్షుడిని కలవనుంది. ఈ పరిణామాలను నిశితంగా గమనిస్తోన్న భారత్.. సరిహద్దుల వద్ద భద్రతను కట్టుదిట్టం చేసింది. సామాజిక మాధ్యమాలపై నేపాల్ ప్రభుత్వం నిషేధం విధించడంతో ఒక్కసారిగా పెల్లుబికిన ఆందోళనల తీవ్రతకు కేపీ శర్మ ఓలీ ప్రధాని పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. దాంతో తదుపరి ప్రభుత్వం ఏర్పాటయ్యేవరకు పరిస్థితులను చక్కదిద్దేందుకు ఆర్మీ బాధ్యతలు తీసుకుంది. ఈ క్రమంలో సైనికులు రాజధాని కాఠ్‌మాండూ వీధుల్లో పహారా కాస్తున్నారు. ప్రజలంతా ఇళ్లల్లోనే ఉండాలని కోరారు. నిరసనకారులు చర్చలకు రావాలని చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ జనరల్ అశోక్ రాజ్ సిగ్దెల్ పిలుపునిచ్చారు. ఈ కర్ఫ్యూ వేళ.. విధ్వంసం, దోపిడీ, దాడులు వంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. నేపాల్ ను ఆనుకొని ఉన్న సరిహద్దు ప్రాంతాల్లో మన దేశం భద్రతను పెంచింది. ఉత్తర్‌ప్రదేశ్‌లోని సరిహద్దు జిల్లాల్లో మార్కెట్లు- మూగబోయాయి. తమ రోజువారీ జీవనానికి ఆటంకం ఏర్పడటంతో స్థానికులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.

## ప్రజాస్వామ్యం పట్ల ఆ ఇద్దరికీ గౌరవం లేదు

(మొదటి తరువాయి)



పోరాడటం సర్వసాధారణమే. కానీ రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడడమే మా లక్ష్యం. మహాత్మాగాంధీ, సర్దార్‌వల్లభారుపటేల్ వంటి గొప్ప వ్యక్తులు జన్మించిన భూమి ఇది. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిపెట్టిన ఈ ఇద్దరు మనకు అత్యంత గౌరవనీయులు. వారివల్లే దేశం ఐక్యం ఉంది. కానీ మరో ఇద్దరు వ్యక్తులు మోడీ, అమిత్‌షా మాత్రం రాజ్యాంగం సురక్షితంగా ఉండాలని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కానీ కోరుకోవడం లేదు' అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఉపరాష్ట్రపతి ఎన్నిలపై ఆయన స్పందించారు. 'మాకు మెజారిటీ- లేదు. అయినప్పటికీ మాకు ఉన్నన్ని ఓట్లు- వచ్చాయి' అని ఖర్గే అన్నారు. ఉపరాష్ట్రపతి ఎన్నికలపై కాంగ్రెస్ సీనియర్ నేత మనీష్ తివారి కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్ జరిగిందని, దీన్ని తీవ్రమైన విషయంగా పరిగణించి దర్యాప్తు చేయాలని ఆయన అన్నారు.

# హైదరాబాద్‌లో ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టాలి

(మొదటి తరువాయి)



కోరారు. ముఖ్యంగా, మెహదీపట్నం రైతుబజార్ వద్ద స్కై వాక్ నిర్మాణానికి భూమి అవసరమని, దీనివల్ల ప్రజలకు మెరుగైన సౌకర్యాలు లభిస్తాయని చెప్పారు. సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి మరో ముఖ్యమైన అంశం రాజీవ్ రహదారి విస్తరణను కూడా ప్రస్తావించారు. హైదరాబాద్-కరీంనగర్-రామగుండంలను కలిపే ఈ రహదారిలో, ప్యాకేజీ జంక్షన్ నుండి ఔటర్ రింగ్ రోడ్డు జంక్షన్ వరకు ఆరు లేన్ల ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి 83 ఎకరాల రక్షణ శాఖ భూమి అవసరమని తెలిపారు. ఈ ప్రాజెక్టు పూర్తి అయితే ట్రాఫిక్ రద్దీ గణనీయంగా తగ్గుతుందని వివరించారు. వీటితో పాటు-, తెలంగాణలో సైనిక్ స్కూల్ ఏర్పాటుపైనా ఈ సమావేశంలో చర్చ జరిగినట్లు- సమాచారం.లంగర్‌హౌజ్ వద్ద గాంధీ సరోవర్ ప్రాజెక్టు కోసం 98.20 ఎకరాల రక్షణశాఖ భూములు తెలంగాణ ప్రభుత్వానికి బదలాయించాలని కోరారు. మూసీ, ఈసీ నదుల సంగమం సమీపంలో 'గాంధీ సర్కిల్ ఆఫ్ యూనిటీ-' నిర్మాణాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. జాతీయ సమైక్యత, గాంధేయ విలువలకు సంకేతంగా గాంధీ సరోవర్ ప్రాజెక్టు నిలుస్తుందని పేర్కొన్నారు. గాంధీ సిద్ధాంతాలను ప్రచారం చేసే నాలెడ్జ్ హబ్, ధ్యాన గ్రామం నిర్మిస్తామన్నారు. చేనేత ప్రచార కేంద్రం, ప్రజా వినోద స్థలాలు, ఘాట్లు-, శాంతి విగ్రహం, మ్యూజియం ఏర్పాటు చేస్తామని రాజ్‌నాథ్ సింగ్‌కు సిఎం తెలిపారు. సీఎం వెంట పలువురు తెలంగాణ ఎంపీలు కూడా ఈ భేటీలో పాల్గొన్నారు. రాజ్ నాథ్ సింగ్‌తో జరిగిన ఈ సమావేశం రాష్ట్ర అభివృద్ధి ప్రాజెక్టులకు ఊతమిస్తుందని భావిస్తున్నారు. ఇదిలావుంటే అణచివేత, దమనకాండపై చాకలి ఐలమ్మ ధిక్కార పతాకాన్ని ఎగురవేశారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. తెలంగాణ గడ్డపై దొరల అహంకారానికి, నిరంకుశత్వానికి వ్యతిరేకంగా 80 ఏళ్ల క్రితమే జంగ్ సైరన్ ఊదిన యోధురాలు అని తెలిపారు. సమ్మక్క, సారలమ్మ, చాకలి ఐలమ్మ స్ఫూర్తితోనే తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించినట్లు గుర్తుచేశారు.

## బీజేపీని నాశనం చేసే కుట్రలు

(మొదటి తరువాయి)

కిషన్ రెడ్డి రాజీనామా చేస్తే తాను కూడా చేస్తానని అన్నారు. కిషన్ రెడ్డి ఇండిపెండెంట్ గా పోటీ- చేయాలి. నేనూ చేస్తా..ఎవరు గెలుస్తారో చూసుకుందాం అని సవాల్ విసిరారు. రాజాసింగ్ ఎప్పుడైనా ఏక్ నిరంజన్ అని..తన వెనుక ఎవరూ లేరన్నారు .రాజీనామా చేయనని ఏం చేసుకుంటారో చేసుకోండని వ్యాఖ్యానించారు. అధికారంలోకి వచ్చే పార్టీని పండబెట్టారని వ్యాఖ్యానించారు. ఇపుడు ఏ కార్యకర్త పనిచేయడానికి ఇష్టపడటం లేదన్నారు. తనపై పోస్టులు పెట్టిన వ్యక్తి ఎక్కడుంటాడో చూసుకోవాలని హితవు పలికారు. తన గురించి విమర్శించే వాళ్లు వాళ్ల గురించి ఆలోచించుకోవాలని సూచించారు రాజాసింగ్. తన మీద విమర్శలు చేసే అర్హత ప్రధాన కార్యదర్శి అశోక్ కు లేదన్నారు. గతంలో ఏబీవీపీ కార్యకర్తలపై కేసులు పెట్టిచ్చిన చరిత్ర అశోక్ దని చెప్పారు.నెలకు డబ్బులిచ్చి సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. బీజేపీ కార్యకర్తల గొంతుకగా తాను మాట్లాడుతున్నానని చెప్పారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి రాజీనామా చేస్తే.. నేను కూడా ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా. ఇద్దరం కలిసి ఎన్నికలకు వెళ్దాం. భాజపా నాకు ఎలాంటి సహకారాలు అందించలేదు. పార్టీలో నేను ఎలాంటి పదవి ఆశించలేదు. ఇప్పుడున్న కమిటీతో రాష్ట్రంలో భాజపా అధికారంలోకి రాదు. ఈ కమిటీతో అధికారంలోకి వస్తే రాజకీయ సన్యాసం చేస్తా. పార్టీని నాశనం చేస్తున్నదెవరో మరోసారి చెబుతా.దిల్లీ పెద్దలు నాకు తరచూ ఫోన్ చేసి మాట్లాడతారు. నాకు ఎప్పటి నుంచో కేంద్రంలోని పెద్దల ఆశీర్వాదం ఉంది. వాళ్లను కలిసి పార్టీలో జరిగిందంతా చెబుతా. నేను ఎప్పటికీ భాజపా నేతనే. సెక్యులర్ వాదిని కాదు. భారత రాష్ట్ర సమితి, కాంగ్రెస్ పార్టీల్లో చేరను. పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసినందుకు యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ ఫోన్ చేసి తిట్టారు. నేను చేసే కామెంట్స్ పార్టీపై కాదు.. కొందరు నేతలపై మాత్రమే. కార్యకర్తలు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. దిల్లీ పెద్దలు పిలిస్తే వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నా అని రాజా సింగ్ తెలిపారు.

## సోషల్ వెల్ఫేర్ లో విద్యార్థుల హాజరు పట్టిక పై నూతన ఒరవడి ...

(మొదటి తరువాయి)



గవర్నరెన్స్ (సిజిజి) డెమోను తిలకించారు. ముఖ్యంగా పైలట్ ప్రాజెక్ట్ దర్గా వసతిగృహం హాజరు పట్టిక ఫేస్ రికగ్నైజేషన్ అటెండెన్స్ అమలులో జరుగుతున్న విధానం, ఎదురవుతున్న సాంకేతిక సమస్యలు సంబంధిత ఏఎస్ డబ్ల్యూఓ వెంకట్ ను అడిగి తెలుసుకున్నారు. హాజరు పట్టిక యాప్ పనితీరు పై సిజిజి డెమోను కమిషనర్ క్షితిజ పర్యవేక్షించారు. ఇదిలా ఉండగా విస్తీర్ణం ఎక్కువగా ఉండి, విద్యార్థులు తక్కువగా ఉన్న ప్రీ మెట్రిక్ వసతి గృహాలలో, కళాశాల విద్యార్థులకు కూడా అనుమతి నివ్వాలని తద్వారా విద్యార్థుల సంఖ్య పెరుగుతుందని అడిషనల్ డైరెక్టర్ శ్రీధర్ అభిప్రాయపడ్డారు. ఈ విషయంపై పలువురు తమ అభిప్రాయాలను తెలియజేశారు. ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ ఫీజుల చెల్లింపు వేరువేరుగా ఉంటాయని, మెనూ వేర్వేరుగా ఉంటుందని, డిడిఓ కోడ్ లు వేరువేరుగా ఉంటాయని అనే అంశాలపై ఎదురయ్యే ఇబ్బందులను అధికారులు వివరించారు. హాస్టల్ విస్తీర్ణం విశాలంగా ఉంటే, ప్రీ మెట్రిక్ మరియు పోస్ట్ మెట్రిక్ విద్యార్థులకు ఉండాల్సి వస్తే, హెచ్ డబ్ల్యు ఓ లు వేరువేరుగా ఉండటం వల్ల ఇబ్బందులు ఏమి ఎదురు కాకపోవచ్చు అని కమిషనర్ అభిప్రాయపడ్డారు. జోగులాంబ గద్వాల జిల్లాలో విస్తీర్ణమైన ప్రీ హాస్టల్ వసతి గృహం లోనే, పోస్ట్ మెట్రిక్ విద్యార్థులకు హాస్టల్ వసతికి జిల్లా కలెక్టర్ అనుమతినిచ్చినట్లు డీఎస్సీడీవో సుషిత తెలిపారు. ప్రతి సంవత్సరం మార్చి నెలాఖరులోగా బిల్లుల చెల్లింపు సకాలంలో జరుగుతే బాగుంటుందని, నూతనంగా ఫైనాన్స్ ఇయర్ లోగా సంగారెడ్డి డిప్యూటీ డైరెక్టర్ అఖిలేశ్వర్ రెడ్డి సూచించారు. ఇదిలా ఉండగా ఫేస్ రికగ్నైజేషన్ సిస్టం అమలు తీరుతెన్నులను పైలట్ ప్రాజెక్టు ద్వారా పరిశీలించి తదుపరి సాంకేతిక సమస్యలను సరిదిద్దవచ్చని కమిషన్ అభిప్రాయపడ్డారు. ఈ వర్క్ షాప్ లో డిప్యూటీ డైరెక్టర్లు, అసిస్టెంట్ డైరెక్టర్లు, ఏ ఎస్ డబ్ల్యూ ఓ లు, హెచ్ డబ్ల్యు ఓ లు డీఎస్సీడీవోలు, ఏ ఎస్ డబ్ల్యూఓ లు, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు, సిబ్బంది తదితరులు ఈ సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు.

## అవినీతి సొమ్మును కక్కిస్తాం



(మొదటి తరువాయి)

సాధింపు చర్యలకు తాము పాల్పడమని, చట్ట ప్రకారమే అన్ని జరుగుతాయని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. కమిటీల ప్రకారమే నిర్ణయాలు ఉంటాయని, ఒక్కో కమిటీ- రిపోర్ట్ వచ్చాక దోషులపై చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఎఫ్ - 1 రేసులో క్యాబినెట్ తీర్మానం లేకుండా విదేశీ కంపెనీలకు ఇవ్వడం.. ఎలక్టోరల్ బాండ్లు బీఆర్ఎస్ పార్టీకి వచ్చినట్టు- ఆధారాలు ఉన్నప్పుడు ఎవరు ఆపినా వారి అరెస్టులు ఆగవని ఆయన స్పష్టం చేశారు.

## పొరుగుదేశాల్లో ఏం జరుగుతందో చూడండి

- అందుకే మన రాజ్యాంగం పట్ల మేం గర్విస్తున్నాం
- గవర్నర్ల కేసు సందర్భంగా చీఫ్ జస్టిస్ ఆసక్తికర వ్యాఖ్య



**న్యూఢిల్లీ**
సుప్రీంకోర్టు బిల్లులను గవర్నర్లు పెండింగ్‌లో పెట్టే అంశాన్ని విచారిస్తూ కీలక వ్యాఖ్యలు చేసింది. నేపాల్, బంగ్లాదేశ్‌లో జరిగిన హింసాత్మక సంఘటనలను ప్రస్తావించింది. బుధవారం సుప్రీంకోర్టులో ఏప్రిల్ 12న ఇచ్చిన ఉత్తర్వులపై విచారణ జరిగింది. రాష్ట్రాలు రూపొందించి బిల్లును క్లియర్ చేయడానికి రాష్ట్రపతి, గవర్నర్లకు గడువును నిర్ణయిస్తూ సుప్రీంకోర్టు ఈ ఉత్తర్వులను ఇచ్చింది. సుప్రీంకోర్టు న్యాయమూర్తులు భారత రాజ్యాంగాన్ని ప్రస్తావిస్తూ.. ప్రజా ప్రాముఖ్యత లేదా ఏ విధంగానైనా ప్రజల్ని ప్రభావితం చేసే ఏదైనా చట్టంపై రాష్ట్రపతి సుప్రీంకోర్టు సలహా కోరే హక్కును నిర్వచించింది. 'మన రాజ్యాంగం పట్ల మేమే గర్విస్తున్నాము' అని ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయ్ అన్నారు. మన పొరుగు దేశాల్లో ఏం జరుగుతుందో చూడండి, నేపాల్ పరిస్థితిని చూశామని సీజేఐ అన్నారు. నేపాల్‌లో జెన్ జెడ్ యువత చేస్తు హింసాత్మక ఆందోళనల్ని సుప్రీంకోర్టు ప్రస్తావించింది. బంగ్లాదేశ్ కూడా ఇలాంటివే జరిగాయని జస్టిస్ విక్రమ్ నాథ్ జోక్యం చేసుకున్నారు. గతేడాది బంగ్లాదేశ్‌లో హింసాత్మక అల్లర్ల కారణంగా, షేక్ హసీనా ప్రధాని పదవికి రాజీనామా చేసి, భారత్ పారిపోయి వచ్చారు. ఒక నెలకు పైగా బిల్లులను రిజర్వ్ చేసే విషయంలో గవర్నర్లను సమర్థిస్తూ సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా సమర్థించిన తర్వాత సుప్రీంకోర్టు నుంచి ఈ వ్యాఖ్యలు వచ్చాయి. రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన బిల్లుల్లో 90 శాతం ఒక నెలలోపే గవర్నర్లు క్లియర్ చేస్తారని తుషార్ మెహతా కోర్టుకు వెల్లడించారు. 1970 నుంచి 2025 వరకు 20 బిల్లులు మాత్రమే రిజర్వ్ చేయబడ్డాయని కోర్టుకు తెలియజేశారు. అయితే, ఈ గణాంకాలను తాము పట్టించుకోమని న్యాయమూర్తులు అన్నారు. తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవి, ఆ రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన 7 బిల్లులను రిజర్వ్ చేయడంతో డీఎంకే ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. రాష్ట్రాల బిల్లుల ఆమోదంలో న్యాయస్థానం తనకు గడువు నిర్దేశిరచడంపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము కోరిన అభిప్రాయం అంశమై సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం ముందు బుధవారం వాదనలు కొనసాగాయి. సీజేఐ జస్టిస్ బి.ఆర్.గవాయ్ నేతృత్వంలోని ఈ ధర్మాసనంలో జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ పి.ఎస్.నరసింహ, జస్టిస్ ఎ.ఎస్.చందూర్కర్ సభ్యులుగా ఉన్నారు.

## 2025 సెప్టెంబర్ 11, గురువారం తెలుగు పంచాంగం




**మాసం - పక్షం**

భాద్రపద మాసం, కృష్ణపక్షం

**తిథిజి**

చతుర్థి: సెప్టెంబర్ 10 3:38 PM - సెప్టెంబర్ 11 12:45 PM

పంచమి: సెప్టెంబర్ 11 12:45 PM - సెప్టెంబర్ 12 9:58 AM

**నక్షత్రం**

అశ్విని: సెప్టెంబర్ 10 4:03 PM - సెప్టెంబర్ 11 1:58 PM

భరణి: సెప్టెంబర్ 11 1:58 PM - సెప్టెంబర్ 12 11:58 AM

**శుభ సమయాలు**

బ్రహ్మ ముహూర్తం: 4:31 - 5:19 AM

అభిజిత్ ముహూర్తం: 11:48 AM - 12:37 PM

అమృతకాలం: 7:23 - 8:50 AM

**అశుభ సమయాలు**

రాహుకాలం: 1:44 - 3:15 PM

యమగండం: 6:07 - 7:38 AM

గులికా: 9:10 - 10:41 AM

దుర్ముహూర్తం: 10:10 - 10:59 AM, 3:03 - 3:51 PM

వర్జ్యం: 10:18- 11:46 AM, 10:46 PM - 12:14 AM

# చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి

– బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమం



**నాగర్‌కర్నూలు, సెప్టెంబర్ 10(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

నాగర్‌కర్నూలు జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డ్ ప్రాంతంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వీరవనిత చాకలి ఐలమ్మ 40వ వర్ధంతిని పురస్కరించుకొని బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, బీసీ సంక్షేమ శాఖ ఇన్‌చార్జి అధికారి యాదగిరి మాట్లాడుతూ "భూమి, భుక్తి కోసం చరిత్ర సృష్టించిన ఐలమ్మ పోరాటపటిమ నేటికీ స్ఫూర్తిదాయకం. అణగారిన వర్గాల హక్కుల కోసం ఆమె చేసిన త్యాగం అమూల్యం" అని పేర్కొన్నారు. మహిళా శక్తికి ప్రతీకగా నిలిచిన ఐలమ్మ సేవలను యువత గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ బీసీ సంక్షేమ అధికారి శ్రీరాములు, తహసిల్దార్ తబితా రాణి, వివిధ కుల సంఘాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, రాజకీయ నాయకులు, కార్యాలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# షాద్‌నగర్ చౌరస్తాలో విద్యార్థుల హక్కుల కోసం ఏబీవీపీ ఉద్యమం



**షాద్‌నగర్, సెప్టెంబర్ 10(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్‌లు, స్కాలర్‌షిప్ బకాయిలు విడుదల చేయాలంటూ షాద్‌నగర్ ముఖ్య చౌరస్తా వద్ద అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఆధ్వర్యంలో విద్యార్థి సంఘాలు బహిరంగ నిరసన చేపట్టాయి. "స్కాలర్‌షిప్ ప్రభుత్వం ఇచ్చే బిక్ష కాదు విద్యార్థుల హక్కు" అంటూ విద్యార్థులు నినాదాలు చేశారు. ప్రైవేట్ కళాశాలల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ నిరసనలో విద్యార్థులు పుస్తకాలు, ప్లకార్డులు పట్టుకొని ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని తీవ్రంగా విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యా రంగ సమస్యలను పట్టించుకోవడం లేదని, రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రి లేకపోవడం వల్ల విద్యార్థుల సమస్యలు పరిష్కారమవడం లేదని ఏబీవీపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యా విధానం పూర్తిగా పక్కదారి పడిందని, విద్యార్థుల భవిష్యత్తు చీకటిలో నెట్టబడుతోందని వారు హెచ్చరించారు. విద్యార్థి సమాజానికి న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ విభాగ్ కన్వీనర్ కళ్లెం సూర్య ప్రకాష్, జిల్లా కన్వీనర్ చందు, షాద్‌నగర్ నగర కార్యదర్శి నవీన్ నాయక్, గ్రేటర్ హైదరాబాద్ సంయుక్త కార్యదర్శి పవన్ తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ సాహితీ గర్వంగా విశ్వనాథ సత్యనారాయణ జయంతి వేడుకలు




**కరీంనగర్, సెప్టెంబర్ 10(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

తెలుగు సాహిత్యానికి శిఖరంగా నిలిచిన జ్ఞానపీఠ్ పురస్కార గ్రహీత విశ్వనాథ సత్యనారాయణను కరీంనగర్ జిల్లా సాహితీ వేత్తలు "దత్త పుత్రుడు"గా గౌరవించారు. కరీంనగర్ శ్రీ రాజరాజేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ – సైన్స్ కళాశాలలో నిర్వహించిన జయంతి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన గంద్ర లక్ష్మణ రావు మాట్లాడుతూవిశ్వనాథ గారు కరీంనగర్ ప్రాంత సంస్కృతిని, భాషను, అస్తిత్వాన్ని ప్రేమించి, గౌరవించి, తన రచనల ద్వారా ఈ భూమికి ప్రత్యేక మాన్యతను కలిగించారని పేర్కొన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రధానాచార్యులు ఆచార్య కలువకుంట రామకృష్ణ మాట్లాడుతూఅటువంటి మహాకవి కళాశాల సాహిత్య వాతావరణానికి కల్పవృక్షంగా నిలిచారని, ఆయన రచనలు విద్యార్థులలో సాహిత్యాభిరుచిని పెంపొందించాయని అన్నారు. తెలుగు శాఖ అధ్యక్షులు డా. బూర్ల చంద్ర శేఖర్ మాట్లాడుతూవిశ్వనాథ సంప్రదాయాన్ని కొనసాగిస్తూ విప్లవాత్మక భావాలను తన రచనలలో ప్రతిబింబించిన వ్యక్తి అని అభివర్ణించారు. అనంతరం విశ్వనాథ సాహిత్య ప్రశ్నావళిలో విజయం సాధించిన విద్యార్థులకు పుస్తక బహుమతులు అందజేశారు. తెలుగు విభాగం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆంగ్ల విభాగాధిపతి నీలం శ్రీనివాస్, పీజీ సమన్వయకర్త మధు రాజేష్, తెలుగు అధ్యాపకులు బూర్ల వేంకటేశ్వర్లు, డా. రాపర్తి శ్రీనివాస్, మెట్టు వేంకటేశ్వర్లు, డా. పాత అశోక్, డా. పుప్పాల చైతన్య, డా. పురస్తుల అనిల్, పొరండ్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ పథకం ద్వారా పేదల ఇంటి కల సాకారం

**తెలకపల్లి, సెప్టెంబర్ 10(నీలగిరి ఎక్స్ ప్రెస్):**

పేదల సంక్షేమమే ప్రభుత్వ విజయ మార్గమని కాంగ్రెస్ మహిళా నాయకురాలు బీరం గీతా బుచ్చిరెడ్డి పేర్కొన్నారు. పెద్దూరు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం రెండో విడతలో భాగంగా ఐదుగురు లబ్ధిదారుల ఖాతాల్లో గోడల స్థాయి బిల్లుగా రూ. లక్ష చొప్పున నిధులు జమ కావడం జరిగింది. పునాది స్థాయిలో మొదటి విడతలోనే రూ. లక్ష చొప్పున బిల్లులు అందుకున్న కొరుపాల కిష్టయ్య, కొరపాల నిరజ, ఇరుగజీవ పార్వతమ్మ, MD షహీన్ బేగం, మొల్గరి పార్వతమ్మ, సంగిశెట్టి కౌసల్య లాంటి లబ్ధిదారులు ఇప్పుడు గోడల స్థాయికి చేరుకున్నారు.



ఇల్లు లేక పదిహేను సంవత్సరాలుగా ఇబ్బంది పడుతున్న ఈ కుటుంబాలకు ఇందిరమ్మ పథకం ఆశాజ్యోతి చూపిందని, వారి జీవితాల్లో వెలుగులు నింపిందని గీతా బుచ్చిరెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదల సంక్షేమానికి ప్రాధాన్యత కల్పిస్తూ, వారి కుటుంబాల్లో ఆనందాన్ని నింపినందుకు కృతజ్ఞతలు తెలిపారు. పథకం ద్వారా వచ్చిన సంతోషం, భద్రత, గౌరవం పేదల జీవితాల్లో స్థిరత్వాన్ని కలిగిస్తోందని ఆమె అభిప్రాయపడ్డారు. ఈ పథకం మూడు దశల్లో అమలవుతోందని, ప్రతి దశలో రూ. లక్ష చొప్పున నిధులు విడుదలవుతున్నాయని ప్రభుత్వం ప్రకటించింది. లబ్ధిదారులు స్వయంగా నిర్మాణ దశల ఫోటోలు అప్‌లోడ్ చేయగలిగే విధంగా ప్రవేశపెట్టిన కొత్త విధానం ద్వారా పారదర్శకత, వేగం పెరిగిందని ఆమె వివరించారు.

# పేదల ఆపద్బాంధవుడిగా నిలిచిన డాక్టర్ రాములు నాయక్ సేవలు చిరస్మరణీయం



**దేవరకొండ, సెప్టెంబర్ 10(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

డాక్టర్ ఎన్. రాములు నాయక్ పేద ప్రజలకు అందించిన సేవలు దేవరకొండ ప్రజానీకానికి చిరస్మరణీయంగా నిలుస్తాయని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పేర్కొన్నారు. సెప్టెంబర్ 10న దేవరకొండ పట్టణంలోని సాయిశివ గార్డెన్‌లో నిర్వహించిన సంతాప సభలో ఆయన పాల్గొని, డాక్టర్ రాములు నాయక్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రవీంద్ర కుమార్ మాట్లాడుతూపవిత్రమైన వైద్య వృత్తిని దైవంగా భావిస్తూ, పేదల జీవితాల్లో వెలుగులు నింపిన మహోన్నత వ్యక్తి డాక్టర్ రాములు నాయక్ అని కొనియాడారు. అర్ధరాత్రి సమయాల్లోనూ "నేనున్నాను" అంటూ సేవలందించిన ఆయన వైద్య సేవా తపస్సు అద్భుతమని ప్రశంసించారు. దేవరకొండ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో సూపరిండెంట్‌గా సుదీర్ఘకాలం సేవలందించిన ఆయన, పేదల ఆపద్బాంధవుడిగా నిలిచారని గుర్తు చేశారు. అందరితో స్నేహంగా మెలిగి, సమాజంలో గౌరవనీయమైన స్థానాన్ని సంపాదించిన వ్యక్తి రాములు నాయక్ అని ఆయన పేర్కొన్నారు. "వైద్యులు దేవుళ్లతో సమానం" అన్న పదానికి అర్థం చూపిన వ్యక్తి ఆయననే అని అన్నారు. ఆయన మృతి దేవరకొండ నియోజకవర్గానికి తీరనిలోటుగా అభివర్ణించారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుక

పాల్గొన్న కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**నకిరేకల్ సెప్టెంబర్ 10(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

భూమి కోసం,భుక్తి కోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ పోరాటానికి స్ఫూర్తిగా నిలిచిన వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా వారి విగ్రహానికి మిర్యాలగూడ ఎమ్మెల్యే లక్ష్మా రెడ్డితో కలిసి పూలమాల వేసి నివాళులు అర్పించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆమె ధైర్యస్ఫూర్తికి గౌరవంగా రాష్ట్ర ప్రభుత్వం వీరనారి చాకలి ఐలమ్మ పేరును మహిళా విశ్వ విద్యాలయంకు నామకరణం చేసింది. చాకలి ఐలమ్మ ఆశయాల సాధన దిశగా ప్రజల సంక్షేమానికి కట్టుబడి పని చేస్తూనే ఉంటాము అని మంత్రి అన్నారు.

# నైజాం నిరంకుశ పాలనకు ఎదురొడ్డి పోరాడిన మహా యోధురాలు ఐలమ్మ



**కందుకూర్,సెప్టెంబర్ 10(నీలగిరి ఎక్స్ ప్రెస్):**

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలో.. కాంగ్రెస్ యూత్ మండల్ అధ్యక్షులు సడపు వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ.... నైజాం నిరంకుశ పాలనకు ఎదురొడ్డి పోరాడిన మహాయోతురాలు ఐలమ్మ అని ఆమె ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా కందుకూరు మండల కేంద్రంలో సవుడపు వెంకటేష్ గౌడ్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఘన నివాళి అర్పించడం జరిగింది.

# తెలంగాణ రాష్ట్ర ఆర్ అండ్ బి ఇంజనీర్ ఇన్ చీఫ్ మర్యాద పూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే



**దేవరకొండ సెప్టెంబర్ 10. (నీలగిరి ఎక్స్ ప్రెస్).**

తెలంగాణ రాష్ట్ర ఆర్ అండ్ బి ఇంజనీర్ గా ఇటీవల నియమితులైన మోహన్ నాయక్ ని దేవరకొండ నియోజకవర్గ శాసన సభ్యులు నేనావత్ బాలునాయక్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజా అవసరాలకు అనుగుణంగా రహదారులు, భవనాల నిర్మాణంలో పారదర్శకత, వేగం, నాణ్యత ప్రధానంగా ఉండాలని ఆకాంక్షించారు. కొత్త బాధ్యతల్లో మోహన్ నాయక్ మరింత ప్రతిష్ఠాత్మకమైన సేవలు అందించి, ప్రభుత్వ సంకల్పాన్ని సాకారం చేస్తారని నమ్మకం వ్యక్తం చేశారు. ఈ సందర్భంలో ఎమ్మెల్యే తో పాటు సహచర శాసన సభ్యులు డా. చిక్కుడు వంశీకృష్ణ, మందుల సామెల్ ఉన్నారు.

# దుండిగల్ తాండ 2 స్కూల్‌లో వన మహోత్సవం

పర్యావరణ పరిరక్షణకు విద్యార్థులతో మొక్కల నాటింపు



**దుండిగల్,సెప్టెంబర్ 10(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

వన మహోత్సవ కార్యక్రమం దుండిగల్ తాండ 2 గవర్నమెంట్ స్కూల్‌లో ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ ఎం. వెంకటేశ్వర్ నాయక్ స్వయంగా స్కూలు విద్యార్థులతో కలిసి మొక్కలు నాటుతూ పర్యావరణ పరిరక్షణకు నూతన శక్తిని నింపారు. ప్రకృతి పరిరక్షణపై అవగాహన పెంచే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కమిషనర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.టి. కార్పొరేషన్ నుండి నర్సింగ్ రావు, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ పి. సాత్విక్, వార్డ్ ఆఫీసర్ సుభాష్, స్కూల్ హెచ్ఎం, మహిళ ఆర్పీలు శాంత, మంజుల, జవాన్ ఎల్లయ్యతో పాటు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. విద్యార్థులు ఉత్సాహంగా మొక్కలు నాటుతూ పర్యావరణ పరిరక్షణలో తమ పాత్రను చాటారు.

# వెనుకబడిన గూడెంలో వెలుగుపూలు

## పిఎ పల్లిలో జనహిత యాత్ర



**దేవరకొండ, సెప్టెంబర్ 10(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
దేవరకొండ నియోజకవర్గంలోని పిఏ పల్లి మండల కేంద్రంలో "జనహిత ఎమ్మెల్యే మార్నింగ్ వాక్ విత్ పీపుల్" కార్యక్రమం సెప్టెంబర్ 10న ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ప్రజా ప్రతినిధులు, అన్ని శాఖల అధికారులతో కలిసి వివిధ కాలనీల్లో పర్యటించారు. ప్రజలతో నేరుగా మమేకమై, వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకొని, అక్కడికక్కడే సంబంధిత అధికారులతో చర్చించి తక్షణ పరిష్కారాలు అందించారు. అనంతరం మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి, కళ్యాణ లక్ష్మి పథకానికి సంబంధించిన చెక్కులను లబ్ధిదారులకు స్వయంగా పంపిణీ చేశారు. ప్రజా సమస్యలు తెలుసుకోవడం, వాటికి తక్షణ పరిష్కారం చూపడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే బాలు నాయక్ తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన పేదలకు చేరవేయడం, ప్రజాక్షేత్రంలోకి అధికారులను తీసుకెళ్లడం ద్వారా ప్రజల నమ్మకాన్ని పెంపొందించడమే ఈ యాత్ర ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, సన్న బియ్యం వంటి పథకాలకు ప్రజల్లో విశేష స్పందన ఉందని, ప్రజల ప్రేమ, సహకారంతో ప్రజా ప్రభుత్వాన్ని మరింత బలోపేతం చేస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ సాగిన ఈ జనహిత యాత్ర పిఏ పల్లి ప్రజల్లో విశ్వాసాన్ని నింపింది. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు, మండల ముఖ్య నాయకులు, మాజీ జడ్పీటీసీలు, ఎంపీపీలు, సర్పంచులు, ఎంపీటీసీలు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్ యుఐ నాయకులు, గ్రామ ప్రజలు, అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి



**ఆమనగల్, సెప్టెంబర్ 10(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు, వీర వనిత చాకలి ఐలమ్మ 40వ వర్ధంతిని రంగారెడ్డి జిల్లా ఆమనగల్‌లో ఘనంగా నిర్వహించారు. రజక సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆమె పోరాట స్ఫూర్తిని స్మరించుకుంటూ, ప్రజల హక్కుల కోసం ఆమె చేసిన త్యాగాలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా సంఘ సేవకులు పాపశెట్టి రాము, రజక సంఘం అధ్యక్షుడు నాగిల్ల జగన్, అంజయ్య, నరసింహ, రమేష్ కృష్ణయ్య, రాములు తదితరులు పాల్గొని ఐలమ్మ సేవలను కొనియాడారు. భూమి కోసం, భుక్తి కోసం, పీడిత ప్రజల విముక్తి కోసం ఆమె చేసిన పోరాటం తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు.

## భాజపా రాష్ట్ర కార్యవర్గంలో వీరేందర్ గౌడ్‌కు కీలక పదవి

ఘనంగా సన్మానించారు బీజేపీ శ్రేణులు



**మంచాల, సెప్టెంబర్ 10(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
తెలంగాణ భారతీయ జనతా పార్టీ నూతన రాష్ట్ర కార్యవర్గాన్ని ఇటీవల ప్రకటించింది. ఈ సందర్భంగా నూతన రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన తూళ్ల వీరేందర్ గౌడ్‌ను ఈ రోజు భాజపా రాష్ట్ర కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి, ఘనంగా సన్మానించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ అభివృద్ధికి ఆయన చూపిన నిబద్ధతను ప్రశంసిస్తూ, భవిష్యత్తులో మరింత శక్తివంతమైన నాయకత్వాన్ని అందించాలని ఆశాభావం వ్యక్తమైంది. ఈ కార్యక్రమంలో మంచాల మండల అధ్యక్షులు నూకం రాజు ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి వేదిరే జగదీశ్వర్ రెడ్డి, కారింగు రాజు గౌడ్, రాష్ట్ర నాయకులు మారగోని శ్రీశైలం యాదవ్, జిల్లా నాయకులు పండాల జంగయ్య తదితరులు పాల్గొన్నారు. వీరందరూ కలిసి వీరేందర్ గౌడ్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తూ, పార్టీకి ఆయన సేవలు మరింత బలాన్ని చేకూర్చాలని ఆకాంక్షించారు.

## చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా దేవరకొండలో బీజేపీ నివాళి



**దేవరకొండ, సెప్టెంబర్ 10(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
తెలంగాణ సాయుధ పోరాట వీరనారి చాకలి ఐలమ్మ 40వ వర్ధంతిని పురస్కరించుకొని దేవరకొండ పట్టణంలో బీజేపీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. పట్టణ శాఖ అధ్యక్షులు పగిళ్ల రామ్ గారి నేతృత్వంలో జరిగిన కార్యక్రమంలో ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్నాటి సురేష్, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నేతల వెంకటేష్ మాట్లాడుతూ"నిజాం పాలనను ఎదిరించి కారంపొడి, రోకలి బండ చేతపట్టి పోరాడిన తెలంగాణ ఆడబిడ్డ చాకలి ఐలమ్మ. ఆమె ధైర్యం, త్యాగం తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు ప్రతిరూపం" అని కొనియాడారు. ఐలమ్మ వారసులైన రజకులకు ఉపాధి, ఉద్యోగాలు కల్పించి అవసరమైన వసతులు ఏర్పాటు చేయాలని నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు బెజవాడ శేఖర్, నక్క వెంకటేష్, ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు అంకురి నరసింహ, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు చండీశ్వర్ పాల్గొన్నారు.

## అత్యవసర వైద్యం కోసం రూ.2.5 లక్షల ఎల్ఓసి

– లబ్ధిదారునికి ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అందజేత



**షాద్‌నగర్, సెప్టెంబర్ 10(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
షాద్‌నగర్ నియోజకవర్గంలోని నందిగామ మండలం మామిడిపల్లి గ్రామానికి చెందిన మహమ్మద్ గౌస్ పాషా కిడ్నీ వ్యాధితో బాధపడుతూ ఆర్థిక సహాయం కోసం ఎమ్మెల్సీ డాక్టర్ నవీన్ రెడ్డిను ఆశ్రయించారు. ఈ విజ్ఞప్తికి వెంటనే స్పందించిన ఎమ్మెల్సీ, ముఖ్యమంత్రి సహాయ నిధికి సిఫారసు చేయగా, మెరుగైన వైద్యం కోసం రూ. 2,50,000 విలువైన ఎల్ఓసి మంజూరైంది. ఈ ఎల్ఓసిని లబ్ధిదారుని కుటుంబ సభ్యులకు స్వయంగా అందజేసిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, ప్రభుత్వ సంక్షేమ నిధులు ప్రజలకు చేరేలా తనవంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు. అత్యవసర వైద్యంలో ఎల్ఓసి వంటి ఆర్థిక సహాయం పేద కుటుంబాలకు అండగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లికట్ట కాంటెస్టెడ్ ఎంపీటీసీ శేరి శ్రీనివాస్ రెడ్డి, మామిడిపల్లి మాజీ ఉపసర్పంచ్ సత్యనారాయణ, బీఆర్ఎస్ నాయకులు రమేష్ గౌడ్, బషీర్, సుధీర్, నర్సింహా గౌడ్ తదితరులు పాల్గొన్నారు. లబ్ధిదారుని కుటుంబ సభ్యులు ఎమ్మెల్సీకి కృతజ్ఞతలు తెలియజేశారు.

## పండుగ పూట పస్తులు ఉండాలా?

– మనోహరాబాద్‌లో సీఐటియు ధర్నా



**మనోహరాబాద్, సెప్టెంబర్ 10(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలో గ్రామ పంచాయతీ కార్మికుల వేతనాలు మూడు నెలలుగా పెండింగ్‌లో ఉండటాన్ని నిరసిస్తూ, తెలంగాణ గ్రామ పంచాయతి ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటియు) ఆధ్వర్యంలో ప్రజా పరిషత్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. "పండుగ పూట పస్తులు ఉండాలా?" అంటూ నినాదాలు చేస్తూ, తమ సమస్యలను అధికారులకు వినిపించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రవీందర్కు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. జిల్లా కార్యదర్శి ఆసిఫ్ మాట్లాడుతూవేతనాలు తక్షణమే చెల్లించాలని, ప్రతి గ్రామ పంచాయతీ కార్మికునికి పోస్టల్ ఇన్సూరెన్స్, ప్రతినెల సబ్బులు, నూనెలు, సంవత్సరానికి రెండు జతల యూనిఫాం, పనిముట్లు వంటి మౌలిక వసతులు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పండుగ సమయాల్లో కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు పడకుండా, కార్మికుల వేతనాలు సమయానికి చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శ్రీకాంత్, అర్జున్, మహేష్, సురేష్, హసన్, శోభ, నవనీత, సునీత, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా బూర నర్సయ్య గౌడ్‌కు ఘన సన్మానం





**మంచాల, సెప్టెంబర్ 10(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని ఇటీవల ప్రకటించింది. ఈ సందర్భంగా భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ తెలంగాణ బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమితులయ్యారు. ఈ పదవికి ఎంపికైన అనంతరం ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి, పార్టీ నాయకులు ఘనంగా సన్మానించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచాల మండల అధ్యక్షులు నూకం రాజు ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి వేదిరే జగదీశ్వర్ రెడ్డి, కారింగు రాజు గౌడ్, రాష్ట్ర నాయకులు మారగోని శ్రీశైలం యాదవ్, జిల్లా నాయకులు పండాల జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## పల్లె దావకాన ప్రారంభించిన ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి



**తెలకపల్లి, సెప్టెంబర్ 10(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
తెలకపల్లి మండలం కర్వాంగా గ్రామంలో నూతనంగా నిర్మించిన పల్లె దావకానను సెప్టెంబర్ 10న నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచూకుళ్ల రాజేష్ రెడ్డి ప్రారంభించారు. గ్రామ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం చేపట్టిన ఈ దావకాన నిర్మాణం, గ్రామ అభివృద్ధికి కీలకంగా నిలుస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్సీ సబ్ ప్లాన్ కింద మంజూరైన సీసీ రోడ్లకు భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే గారికి వివరించగా, త్వరలోనే తగిన పరిష్కారాలు తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు. ప్రజలతో నేరుగా మమేకమై, వారి అభ్యర్థనలను గౌరవంగా స్వీకరించిన ఎమ్మెల్యే, ప్రజా ప్రభుత్వానికి నిబద్ధతను చాటారు. ఈ కార్యక్రమంలో తెలకపల్లి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ బండ పర్వతాలు, మాజీ ఉపసర్పంచి అమరేందర్ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ గోపాస్ జంగయ్య, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, సంబంధిత శాఖల అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కారింగు సత్తయ్య దశదినకర్మలో బిఆర్ఎస్ నాయకుల ఘన నివాళి



**యాచారం, సెప్టెంబర్ 10(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
యాచారం మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వైస్ చైర్మన్ కారింగు యాదయ్య తండ్రి కారింగు సత్తయ్య గారి దశదినకర్మ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి బిఆర్ఎస్ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కర్నాటి రమేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి పాచ్చ భాషా, పీఏసీఎస్ చైర్మన్ తోటిరెడ్డి రాజేందర్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు, యువ నాయకులు, కార్యకర్తలు పాల్గొని సత్తయ్య సేవలను స్మరించుకున్నారు.

## న్యాయవాదులపై దాడులకు వ్యతిరేకంగా కరీంనగర్‌లో నిరసనలు



**కరీంనగర్, సెప్టెంబర్ 10(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మేడ్చల్, ఖమ్మం, ఆదిలాబాద్ బార్ అసోసియేషన్ సభ్యులపై జరిగిన దాడులను నిరసిస్తూ కరీంనగర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కోర్టు ఆవరణలో న్యాయవాదులు నిరసన చేపట్టారు. అధ్యక్షుడు లింగంపల్లి నాగరాజు, ప్రధాన కార్యదర్శి కందుల అరుణ్ కుమార్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో న్యాయవాదుల రక్షణ చట్టాన్ని వెంటనే అమలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి డిఆర్ఓకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కుసుంబ కృష్ణ రావు, కొరివి వేణుగోపాల్, పెంచాల మురహరి రావు, బి రామ్ రెడ్డి, పి బాపు రావు, వినయ్, కె శ్రీనివాస్, జె గణేశ్, కె పరశురాం, బి వేణు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమం

**రంగారెడ్డి, సెప్టెంబర్ 10(నీలగిరి ఎక్స్ ప్రెస్):** రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 10న ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ప్రధాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి గారు అధ్యక్షత వహించగా, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఏ.వి.ఎన్. రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతల సన్మానంలో పాల్గొన్న ఎమ్మెల్సీ ఏ.వి.ఎన్. రెడ్డి మాట్లాడుతూ"విద్యార్థుల ప్రగతి, దేశ అభివృద్ధి గురువులపై ఆధారపడి ఉంటుంది. ఆదర్శ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అపారమైనది. ప్రభుత్వాలు విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలి. పాఠశాలల్లో ఉపాధ్యాయులు



మాత్రమే కాకుండా, తగిన భౌతిక వసతులు, సపోర్టింగ్ స్టాఫ్ కూడా ఉండేలా చర్యలు తీసుకోవాలి" అని పేర్కొన్నారు."ఉపాధ్యాయ వృత్తి సమాజంలో అత్యున్నతమైనది. స్వచ్ఛంద సంస్థలు గురువులను పూజించాలి. గురు పూజ సందర్భంగా ప్రభుత్వం ఉపాధ్యాయులను సన్మానించి, అవార్డులతో పాటు రివార్డులు కూడా అందించాలి" అని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, దయానంద్, చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య, జిల్లా అదనపు కలెక్టర్లు, ఈఓ సుశీందర్ రావు, తపస్ రాష్ట్ర అధ్యక్షులు హన్మంత్ రావు, తపస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు కోట్ల కాశిరావు, పూజారి రమేశ్, వివిధ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఐలమ్మ స్ఫూర్తితో అణచివేతకు వ్యతిరేకంగా పోరాడాలి:

-కృష్ణవేణి



**వనపర్తి,సెప్టెంబర్ 10(నీలగిరి ఎక్స్ ప్రెస్):** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు వీరనారి చిట్యాల ఐలమ్మ పోరాట స్ఫూర్తితో మహిళల అణచివేతకు వ్యతిరేకంగా, హక్కుల సాధనకై పోరాడాలని ఎన్ఎఫ్ఐడబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు కృష్ణవేణి పిలుపునిచ్చారు. ఈరోజుఐలమ్మ 40వ వర్ధంతిని ఎన్ఎఫ్ఐ డబ్ల్యు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వనపర్తి శ్వేతా నగర్ ఆఫీస్ లో నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తన పండించిన పంట ను అన్యాయంగా తరలించకపోతున్న విసునూరు దొర రామచంద్ర రెడ్డి పై తిరగబడి తరిమికొట్టిందన్నారు. తుపాకి ధరించి భూమికోసం భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో దూకిందన్నారు. కష్టాలు ఎదురైనా వెనకడుగు వేయలేదని ఆ పోరాట స్ఫూర్తిని మహిళలు పునికి పుచ్చుకోవాలి అన్నారు. ఇప్పటికీ మహిళలకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వడం లేదన్నారు. మహిళలు, బాలికలపై అత్యాచారాలు, హత్యలు, వరకట్నం వేధింపులు ఆగటం లేదన్నారు. వ్యతిరేకంగా పోరాడాలన్నారు. జిల్లా గౌరవ అధ్యక్షురాలు కళావతమ్మ, పట్టణ కన్వీనర్ జయమ్మ, కో కన్వీనర్లు శిరీష, భూమిక, వెంకటమ్మ, శ్రీదేవి, జ్యోతి, సుప్రియ తదితరులు పాల్గొన్నారు.

## వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**తుక్కుగూడ,సెప్టెంబర్ 10(నీలగిరి ఎక్స్ ప్రెస్):** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ కేంద్రంలో వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి నాంది పలికిన చాకలి ఐలమ్మ పోరాటాలు భావితరాలకు స్ఫూర్తిదాయకమని ఎమ్మెల్యే అన్నారు.కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, పాల్గొన్నారు.

## విప్లవ ధృవతార చాకలి ఐలమ్మకు ఘన నివాళి



**కోహెడ, సెప్టెంబర్ 10(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** సిద్దిపేట జిల్లా కోహెడ మండలంలోని భార్గవాపురంలో చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి వేడుకలు జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పిడిశెట్టి రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ సర్పంచ్ దొమ్మట జగన్ రెడ్డి హాజరై ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బస్వారాజ్ శంకర్ మాట్లాడుతూ, భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడిన చిట్యాల ఐలమ్మ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి నాంది పలికిన వీరవనిత అని కొనియాడారు. బీసీల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తున్న పిడిశెట్టి రాజును ప్రత్యేకంగా సన్మానించారు.కార్యక్రమంలో బీమ్ రెడ్డి మల్లారెడ్డి, రావుల శ్రీనివాస్, బస్వారాజ్ లక్ష్మణ్, పున్నం సత్యనారాయణ, అర్షణపల్లి జయకృష్ణ, డాక్టర్ వేల్పుల జయ శంకర్, బైరి సుధాకర్, కూరెళ్ల లింగం తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ పోరాట స్ఫూర్తికి ప్రతీకగా చాకలి ఐలమ్మ వర్ధంతి



**నల్గొండ, సెప్టెంబర్ 10(నీలగిరి ఎక్స్ ప్రెస్):** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు, వీరవనిత చాకలి ఐలమ్మ 40వ వర్ధంతిని పురస్కరించుకొని నల్గొండ పట్టణంలోని సాగర్ రోడ్ వద్ద గల రజక భవనం ఎదుట ఆమె విగ్రహానికి రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ"భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరీ విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ పోరాటానికి చాకలి ఐలమ్మ గారు స్ఫూర్తిగా నిలిచారు. ఆమె ధైర్యం, త్యాగం, పోరాట శక్తికి గౌరవంగా రాష్ట్ర ప్రభుత్వం మహిళా విశ్వవిద్యాలయానికి ఆమె పేరును నామకరణం చేసింది. ఐలమ్మ ఆశయాల సాధన దిశగా ప్రజల సంక్షేమానికి కట్టుబడి పని చేస్తూనే ఉంటాం" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, సట్టు శంకర్, పలువురు రజక సంఘం నాయకులు పాల్గొని చాకలి ఐలమ్మ సేవలను స్మరించుకున్నారు.

## పర్యావరణ పరిరక్షణకు మొక్కలే మార్గం

– మొక్కలు నాటడమే కాదు, సంరక్షణ కూడా అవసరం: కలెక్టర్ త్రిపాఠి



**నల్గొండ, సెప్టెంబర్ 10(నీలగిరి ఎక్స్ ప్రెస్):** చిట్యాల మండలం పెదకాపర్తి వద్ద ఉన్న హెటిరో కంపెనీ అనుబంధ సంస్థ దశమి లాబ్స్ ఫార్మా ఆవరణలో వనమహోత్సవం సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ త్రిపాఠి మాట్లాడుతూ "మొక్కలు నాటడమే కాదు, వాటిని సంరక్షించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి" అని పిలుపునిచ్చారు."నాటిన మొక్కలు నీరులేక ఎండిపోతున్నాయి. అందువల్ల ప్రతి మొక్కకు నిరంతరంగా నీరు అందేలా చర్యలు తీసుకోవాలి. అవసరమైతే డ్రిప్ సౌకర్యం లేదా ట్యాంకర్ ద్వారా నీరు పోయాలి. పర్యావరణ పరిరక్షణకు ఇది అత్యవసరం" అని ఆమె సూచించారు. దశమి ఫార్మాస్యూటికల్ ల్యాబ్ ఆవరణ పర్యావరణానికి అనుకూలంగా ఉండటం అభినందనీయం అని పేర్కొంటూ, ఫ్యాక్టరీలో పనిచేసే సిబ్బంది, బయట వ్యక్తుల భద్రత దృష్టిలో ఉంచుకోవాలని, పారిశ్రామిక భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ సూచించారు.అవసరమైతే కంపెనీ ఆవరణలో మియావాకి తరహాలో చిట్టడవులు అభివృద్ధి చేయాలని, భవిష్యత్తులో నల్గొండ వంటి ప్రాంతాలకు పచ్చదనం ఎంతగానో అవసరమని, అందుకు ప్రతి ఒక్కరూ విరివిగా మొక్కలు నాటాలని ఆమె పిలుపునిచ్చారు.

## మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్లగొండ,సెప్టెంబర్ 10 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** ఈనెల 15న రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ నల్గొండ లోని మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ నాల్గవ స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరుకానున్న దృష్ట్యా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి చెప్పారు. బుధవారం ఆమె జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తో కలిసి మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయాన్ని సందర్శించి రాష్ట్ర గవర్నర్ పాల్గొననున్న స్నాతకోత్సవ వేదికను పరిశీలించారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ రాష్ట్ర గవర్నర్ రాక సందర్భంగా ముందు నుండే మహాత్మా గాంధీ యూనివర్సిటీ లో పూర్తిస్థాయిలో భద్రత ఏర్పాటు చేస్తామని, తనిఖీలు ఉంటాయని, గుర్తింపు కార్డులు ఉన్నవారిని మాత్రమే ఆ రోజు లోపలికి అనుమతించడం జరుగుతుందని, గేటు వద్ద తనిఖీ కోసం యూనివర్సిటీ తరపున నలుగురు బృందం సభ్యులు ఏర్పాటు చేయాలని వైస్ ఛాన్సలర్ లను కోరారు .రాష్ట్ర గవర్నర్ కార్యక్రమానికి హాజరయ్యే అందరి పేర్ల జాబితాను ముందే సమర్పించాలని ఆయన కోరారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి

-తెలంగాణ పోరాట స్ఫూర్తికి ఘన నివాళి



**జగదేవపూర్, సెప్టెంబర్ 10(నీలగిరి ఎక్స్ ప్రెస్)** గజ్వేల్ నియోజకవర్గంలోని జగదేవపూర్ మండల కేంద్రంలో తెలంగాణ సాయుధ పోరాట వీరవనిత చాకలి ఐలమ్మ 40వ వర్ధంతిని పురస్కరించుకొని సెప్టెంబర్ 10న ఘనంగా నివాళులర్పించారు. "భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరీ విముక్తి కోసం" పోరాడిన ఐలమ్మ స్ఫూర్తిని స్మరించుకుంటూ, ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి, స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. తెలంగాణ ఉద్యమంలో బలహీన వర్గాల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన చాకలి ఐలమ్మ తెలంగాణ మహిళల ధైర్యానికి ప్రతీకగా నిలిచారని నాయకులు పేర్కొన్నారు.

## భగత్ సింగ్ స్ఫూర్తితో హుస్నాబాద్‌లో డ్రగ్స్ నిర్మూలనకు ఏఐవైఎఫ్ ఉద్యమం



**హుస్నాబాద్, సెప్టెంబర్ 10(నీలగిరి ఎక్స్ ప్రెస్)** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో డ్రగ్స్, గంజాయి, మాధకద్రవ్యాల వ్యతిరేకంగా అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) ఆధ్వర్యంలో చైతన్య కార్యక్రమం నిర్వహించారు. "భగత్ సింగ్ స్ఫూర్తితో మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా పోరాడుదాం" అనే నినాదంతో యువతను చైతన్యపరచే లక్ష్యంతో ఈ కార్యక్రమం సాగింది.ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు జనగాం రాజ్ కుమార్ మాట్లాడుతూ"చాప కింద నీరులా విస్తరిస్తున్న డ్రగ్స్ మాఫియా కోట్ల రూపాయల దందాగా మారుతోంది. ఫార్మా, కెమికల్ పరిశ్రమల పేరిట మత్తు పదార్థాల సరఫరా చేస్తున్న దుర్మార్గులను కఠినంగా శిక్షించాలి" అని డిమాండ్ చేశారు. డ్రగ్స్ నిర్మూలన కోసమే ఏర్పడిన ఈగల్, నార్కోటిక్, ఎన్ఫోర్స్మెంట్ వింగ్, ఎలైట్ యాక్షన్ గ్రూప్, డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ వంటి సంస్థలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ, సంబంధిత అధికారులను సస్పెండ్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు బండి అబిలాష్, సాయి, మచ్చేంద్ర, శ్రీను, చరణ్, మనోజ్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు. యువతను మత్తు పదార్థాల బానిసత్వం నుంచి రక్షించేందుకు సమాజం మొత్తం కలిసికట్టుగా పోరాడాల్సిన అవసరం ఉందని నాయకులు పేర్కొన్నారు.

## చాకలి ఐలమ్మకు కరీంనగర్ బీజేపీ ఘన నివాళి



**కరీంనగర్, సెప్టెంబర్ 10(నీలగిరి ఎక్స్ ప్రెస్):** తెలంగాణ సాయుధ పోరాట వీరవనిత చాకలి ఐలమ్మ 40వ వర్ధంతిని పురస్కరించుకొని కరీంనగర్ కలెక్టరేట్ రోడ్డులోని ఆమె విగ్రహానికి బీజేపీ పార్లమెంటు కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ"నిజాం నియంతృత్వ పాలనపై తిరుగుబాటు చేసిన యోధురాలు ఐలమ్మ. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం ఆమె చేసిన పోరాటం తెలంగాణ ప్రజల తెగువకు ప్రతీక. ఆమె ధైర్యం, త్యాగం, పోరాట స్ఫూర్తి మహిళా లోకానికి మార్గదర్శకం" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ నాగసముద్రం ప్రవీణ్, యువమోర్చా జిల్లా నాయకులు మునిగంటి కుమార్, పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ ఉప్పరపెల్లి శ్రీనివాస్, యువమోర్చా ఉపాధ్యక్షులు గుండారం సంపత్, ఇసపెల్లి మహేష్, చిక్కుల కిరణ్, కొలిపాక అరవింద్, ఆవునూరి భరత్, కొత్తకొండ వెంకటసాయి తదితరులు పాల్గొని ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.

# సాయుధ పోరాటాన్ని వక్రీకరించేందుకు బిజెపి కుట్ర: సిపిఐ

**వనపర్తి,సెప్టెంబర్ 10 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని వక్రీకరించేందుకు బిజెపి కుట్ర చేస్తోందని, తిప్పి కొట్టాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి రమేశ్ పిలుపునిచ్చారు. వనపర్తి అంబేద్కర్ చౌక్ లో సిపిఐ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మ 40వ వర్ధంతిని నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కార్యదర్శి రమేశ్, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీరామ్, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ మాట్లాడారు. నిజాం నిరంకుశ పాలన, రజాకార్ల, దొరలు భూస్వాముల పీడనం నుంచి ప్రజల విముక్తి కోసం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం సిపిఐ ఆధ్వర్యంలో జరిగింది అన్నారు. దొరల దౌర్జన్యం ఆగడాలకు వ్యతిరేకంగా చిట్యాల ఐలమ్మ సిపిఐ లో చేరి ప్రజల పక్షాన పోరాటం చేసిందన్నారు. 3000



గ్రామాలను దొరల నుంచి విముక్తి చేసి, పది లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిన ఘన చరిత్ర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి ఉందన్నారు. పోరాటంలో 4,500 మంది కమ్యూనిస్టు వీరులు అమరులయ్యారన్నారు. భూమి భుక్తి విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని, బిజెపి హిందూ– ముస్లిం పోరాటంగా చిత్రీకరించే కుట్ర చేస్తోందన్నారు. ప్రజలకు అబద్ధాలు చెప్పి నమ్మించేందుకు ఆపసోపాలు పడుతుందన్నారు. ప్రజలు తిప్పి కొట్టాలన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి అసలైన వారసులు కమ్యూనిస్టులు మాత్రమే అన్నారు. జిల్లా కార్యవర్గ సభ్యులు కళావతమ్మ,శ్రీరామ్, ఎర్ర కురుమయ్య,రమణ, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు మహేష్, ఏఐఎస్ఎఫ్ డివిజన్ కార్యదర్శి వంశీ, ఎన్ఎఫ్ఐ డబ్ల్యు పట్టణ కన్వీనర్ జయమ్మ, కో కన్వీనర్లు శిరీష,శ్రీదేవి, భూమిక,మహిళా నేతలు వెంకటమ్మ, జ్యోతి, సుప్రియ తదితరులు పాల్గొన్నారు.

# ఐలమ్మ స్ఫూర్తితో వృత్తిదారులు ఉద్యమించాలి

**యాదాద్రి,సెప్టెంబర్ 10 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని పెంపొదించుకొని రజకుల హక్కుల కోసం, వృత్తిదారుల సమస్యలపై ఉద్యమించాలని తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డెబోయిన వెంకటేష్ వృత్తిదారులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా భువనగిరి మండల కేంద్రం, బస్వాపురం ,హనుమాపురం, చందుపట్ల పలు కేంద్రాల్లో సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 40వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ.. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన తెలంగాణ సాయుధరైతంగా పోరాటానికి పునాదులు వేసింది చిట్యాల ఐలమ్మ అని కొనియాడారు. అగ్రకులాల స్త్రీలు, దొరసానిలు తమను కూడా దొర అని ఉత్పత్తి కులాల చేత పిలిపించుకునే సంస్కృతికి చరమగీతం పాడిన వారిలో ఐలమ్మ ముందంజలో ఉన్నారని అన్నారు. తమను దొరా అని పిలువని ఉత్పత్తి కులాల స్త్రీల మీద తమ భర్తలను ఉసిగొల్పి దగ్గరుండి అఘాయిత్యం చేయించేవారు అని అన్నారు. భూమికోసం ,భుక్తి కోసం, వెట్టిచాకిరి నుండి విముక్తి కోసం జరిగిన మహోత్తర తెలంగాణ సాయుధ



రైతాంగ పోరాటంలో గ్రామ గ్రామాన ప్రజలను సమీకరించి పోరాట తత్వాన్ని నేర్పింది అన్నారు. ఐలమ్మ కౌలుకు తీసుకున్న 40 ఎకరాల్లో 4 ఎకరాల భూమిలో సాగును కొనసాగించి పండిన పంటను నాటి విసునూరు దేశ్ముఖు రామచంద్రారెడ్డి అక్రమంగా తీసుకెళ్లే ప్రయత్నం చేశారు. దొరల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాటం మాత్రం ఆపలేదన్నారు. నా ప్రాణం పోయాక ఈ పంట భూమి మీరు దక్కించుకోగలరు అంటూ మాటల్ని తూటలుగా మలుచుకొని దొరల గుండెల్లో బడబాగ్నిలా రగిలిన తెలంగాణ రైతాంగ విప్లవాగ్ని చాకలి ఐలమ్మ అని కొనియాడారు. ఈ దొరగాడు ఇంతకంటే ఇంకా నన్ను ఏ విధంగా నష్టపెట్టగలడు అని తనలో తాను ప్రశ్నించుకున్నది నీ దొరవాడు ఏం చేస్తాడు రా అని మొక్కవోని ధైర్యంతో రోకలిబండ చేతబూని గూండాలను తరిమికొట్టిందని, కాలినడకన వెళ్లి దొరకు సవాల్ విసిరిందని, ఐలమ్మ భూ పోరాటం విజయంతో ధాన్యాన్ని ప్రజలకు పంచారు అలాగే 90 ఎకరాల దొర భూమిని కూడా ప్రజలకు పంచారు ఐలమ్మ భూ పోరాటంతో మొదలుకొని సాయుధ పోరాటం చివరి వరకు 4000 మంది ఉత్పత్తి కులాల వారు అమరులయ్యారని 10 లక్షల ఎకరాల భూమి పంపకం జరిగిందన్నారు. ఐలమ్మ స్ఫూర్తితో పాలక ప్రభుత్వాలు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీల అమలు కొరకై భవిష్యత్తు ఉద్యమాలకు రజక వృత్తిదారులందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బస్వాపురం అధ్యక్షులు ముదిగొండ జమ్మయ్య రజక వృత్తిదారుల సంఘం జిల్లా కోశాధికారి ముదిగొండ కృష్ణ, ఉడుత రాఘవులు, మరిపెల్లి కిష్టయ్య, రాసాల కృష్ణ, ముదిగొండ అంజమ్మ, ముదిగొండ శేమంత, ముదిగొండ కృష్ణ, ముదిగొండ భాస్కర్, ముదిగొండ జమ్మాలు, ముదిగొండ బాలకృష్ణ, మరిపెల్లి రాములు, ముదిగొండ మహేష్, బొజ్జ అంజయ్య, ముదిగొండ భాను లు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి నేటి తరానికి మార్గదర్శకం

– బి.దత్తు నాయక్



**మహేశ్వరం, సెప్టెంబర్ 10(నీలగిరి ఎక్స్ ప్రెస్):** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 40వ వర్ధంతిని పురస్కరించుకొని మహేశ్వరం కేంద్రంలో సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బి.దత్తు నాయక్ మాట్లాడుతూ"ఐలమ్మ ఒకే వర్గానికి చెందిన నాయకురాలు కాదు, అన్ని వర్గాల ప్రజలకు స్ఫూర్తినిచ్చిన పోరాట యోధురాలు. నిజాం పాలనకు, ఫ్యూడల్ ప్రభువుల ఆగడాలకు వ్యతిరేకంగా ఆమె చేసిన త్యాగం దేశానికి గర్వకారణం. నేటి తరానికి ఆ చరిత్రను తెలియజేయడం కమ్యూనిస్టుల బాధ్యత" అని పేర్కొన్నారు. అలాగే, "బీజేపీ నాయకులు తెలంగాణ పోరాటాన్ని వక్రీకరించేందుకు కుట్రలు చేస్తున్నారు. తెలంగాణ వీలీనంపై సంబంధం లేని నాయకులు మాట్లాడటం సిగ్గుచేటు" అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ యాదయ్య, మునగపాటి నవీన్, అంబయ్య, నందం కాకి, ఈశ్వర్ కుమార్, సురేష్, కృష్ణరాజు తదితర రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

## పోరాటాలకు చాకలి ఐలమ్మ స్ఫూర్తి

– గంగవరం రామకృష్ణారెడ్డి



**వనపర్తి, సెప్టెంబర్ 10(నీలగిరి ఎక్స్ ప్రెస్):** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా వనపర్తిలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అభ్యర్థి గంగవరం రామకృష్ణారెడ్డి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నమస్కరించారు. ఆయన మాట్లాడుతూ, తెలంగాణ విముక్తి కోసం ఐలమ్మ చేసిన పోరాటాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయని గుర్తుచేశారు. "ఆమె ధైర్యసాహసాలు, త్యాగబలం నేటి తరానికి మార్గదర్శనం చేస్తాయి. చాకలి ఐలమ్మ వీరత్వం తెలంగాణ మహిళలకు ప్రత్యేకమైన స్ఫూర్తి. తిరుగుబాటు చేస్తే ఎవరినైనా ఎదుర్కోవచ్చని చాటి చెప్పిన వ్యక్తిత్వం ఆమెది" అని అన్నారు. అలాగే గ్రామీణ ప్రజల హక్కుల కోసం ఐలమ్మ గళమెత్తిన తీరు తెలంగాణలో సామాజిక న్యాయ పోరాటాలకు పునాది వేసిందని రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. ఆమెను ఆదర్శంగా తీసుకుని ప్రజాసమస్యలపై నిబద్ధతతో పనిచేయాలని యువతకు పిలుపునిచ్చారు.

# చాకలి ఐలమ్మ ఆశయ సాధనకు కృషి చేయాలి

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**భూపాలపల్లి, సెప్టెంబర్ 10(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
భూపాలపల్లి జిల్లా కేంద్రంలో చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా ఆమె విగ్రహానికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మీతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే



మాట్లాడుతూ"తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ పాత్ర విశేషమైనది. ఆమె మహిళా చైతన్యం, బహుజన ఆత్మగౌరవానికి మార్గం చూపిన వీరవనిత. ఆమె ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి" అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# రంగారెడ్డి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు

– పులికంటి లక్ష్మయ్యకు ఘన సన్మానం



**మాడుగుల, సెప్టెంబర్ 10(నీలగిరి ఎక్స్ ప్రెస్):** మాడుగుల మండలానికి చెందిన పులికంటి లక్ష్మయ్య రంగారెడ్డి జిల్లా సాంఘిక శాస్త్రం విభాగంలో ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికై, జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా విద్యాధికారి (డీఈఓ) చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకున్నారు. ఈ గౌరవప్రదమైన సందర్భాన్ని పురస్కరించుకొని మండల ప్రజలు, విద్యార్థులు, నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.గత ముప్పై ఐదు సంవత్సరాలుగా విద్యార్థుల జీవితమే తన జీవితం అనుకొని, నిరంతరంగా కృషి చేస్తూ, అనేకమందిని ప్రతిభావంతులుగా తీర్చిదిద్దిన లక్ష్మయ్య సేవలను గుర్తించి ఈ అవార్డు ప్రదానం చేయడం జరిగింది. ప్రస్తుతం ఆయన జెడ్పీహెచ్ఎస్ ఆదిభట్లలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్నారు. విద్యా బోధనలో నిబద్ధత, విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం కోసం చేసిన కృషి, సమాజ నిర్మాణంలో.ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు, తల్లిదండ్రులు, స్థానిక ప్రజాప్రతినిధులు ఆయనకు అభినందనలు తెలియజేశారు.

## ప్రభుత్వ పాఠశాలకు వాటర్ ప్యూరి ఫైడ్ అందజేత




**ఎలిగేడు, సెప్టెంబర్ 10(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మండలంలోని ధూళికట్ట ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారని అదే గ్రామానికి చెందిన బుద్ధినేని సత్యనారాయణరావు బుధవారం 21000 విలువగల వాటర్ ప్యూరిఫైడ్ మిషన్ ను పాఠశాలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను చదువుకున్న పాఠశాలకు తన వంతు బాధ్యతగా చేయూతనియ్యడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. దూళికట్ట పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు తన సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని చెప్పారు పాఠశాలకు వాటర్ ప్యూరిఫైడ్ అందించడంపై ప్రధానోపాధ్యాయులు సదయ్య ఉపాధ్యాయులు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## రైతులకు నానో యూరియా ప్లస్ పంపిణీ

పంట దిగుబడికి తోడ్పాటు



**ఎలిగేడు, సెప్టెంబర్ 10(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఎలిగేడు మండలంలోని సుల్తాన్‌పూర్, ర్యాకాల్ దేవ్‌పల్లె, రాములపల్లె గ్రామాల్లోని రైతులకు 805 యూరియా బస్తాలు, 300 నానో యూరియా ప్లస్ బాటిళ్లు పంపిణీ చేసినట్లు మండల వ్యవసాయ అధికారి ఉమాపతి తెలిపారు. ఇందులో ధూళికట్ట సింగిల్ విండో ద్వారా 250 బస్తాలు పంపిణీ చేశారు. నానో యూరియా ప్లస్‌ను పిచికారి చేయడం వల్ల 20 రోజుల పాటు మొక్కలకు నత్రజని అందుతుందని, దీని వలన పంట దిగుబడి పెరుగుతుందని ఆయన వివరించారు. సంప్రదాయ యూరియాకు సమానమైన నానో యూరియాను ఇతర పురుగుమందులతో కలిపి పిచికారి చేయాలని రైతులకు సూచించారు.

## చాకలి ఐలమ్మకు ఘన నివాళి

బీజేపీ ఆధ్వర్యంలో శంకరపట్నంలో వర్ధంతి వేడుకలు



**కరీంనగర్,సెప్టెంబర్ 10(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
తొలి భూ పోరాటానికి నాంది పలికిన ధైర్యశాలి, వీరవనిత చాకలి ఐలమ్మ సేవలను గుర్తు చేస్తూ బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఘనంగా నివాళులర్పించారు. శంకరపట్నం బీజేపీ శాఖ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన వర్ధంతి కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసిన గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ"భూమి, భుక్తి, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన ఐలమ్మ తెలంగాణ ప్రజల తెగువకు ప్రతీక. ఆమె పోరాట స్ఫూర్తి ప్రతి ఒక్కరికీ ఆదర్శం కావాలి" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి అలివెళ్లి సమ్మిరెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు కొమురయ్య, జిల్లా కౌన్సిల్ సభ్యులు దశరాపు నరేందర్, మండల ఉపాధ్యక్షులు ఎల్కపాల్లి సంపత్, మండల అధ్యక్షులు బిజీలి సారయ్య, శక్తీ కేంద్ర ఇంఛార్జి రాచమల్ల శ్రీనివాస్, చుక్కల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అమీర్‌పేట్‌లో చాకలి ఐలమ్మ వర్ధంతి వీరనారికి ఘన నివాళులు



**మహేశ్వరం, సెప్టెంబర్ 10(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

మహేశ్వరం మండలం అమీర్‌పేట్ గ్రామంలో తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి చిహ్నం చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకొని సెప్టెంబర్ 10న ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చాకలి యాదయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఆవుల యాదయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గుల్లూరి రాజు, గ్రామ పెద్దలు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు. వీరనారి ఐలమ్మ సేవలను స్మరించుకుంటూ, రజక సంఘం, వివిధ కుల సంఘాల నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.

# చాకలి ఐలమ్మ స్ఫూర్తిగా మహిళలు వీరవనితలుగా మారాలి

-కిచ్చెన్న లక్ష్మారెడ్డి



**సరూర్‌నగర్, సెప్టెంబర్ 10(నీలగిరి ఎక్స్ ప్రెస్):**

తెలంగాణ సాయుధ పోరాట వీరవనిత చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకొని ఆర్కేపురం డివిజన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్న లక్ష్మారెడ్డి పాల్గొని ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ"భూమి, భుక్తి, విముక్తి కోసం పోరాడిన ఐలమ్మ స్ఫూర్తి నేటి మహిళలకు మార్గదర్శకంగా నిలవాలి. నిస్వార్థంగా ప్రజల కోసం కష్టపడిన నాయకులను ఆదర్శంగా తీసుకోవాలి" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో దేప భాస్కర్ రెడ్డి, పూన్న గణేష్, చిలుక ఉపేందర్ రెడ్డి, గట్ల రవీంద్ర, సురేందర్ కుమార్, బొడ్డుపల్లి మహేందర్, పగడాల ఎల్లయ్య, పగడాల శ్రీశైలం, అంజి, దల్లి తదితర రాష్ట్ర, జిల్లా, డివిజన్ కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకులు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ ప్రతినిధులు పాల్గొన్నారు.

# రావి నారాయణరెడ్డికి నవయుగ యూత్ ఘన నివాళి



**కందుకూర్, సెప్టెంబర్ 10(నీలగిరి ఎక్స్ ప్రెస్):**

తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, ప్రజాస్వామ్యవాది, నల్లగొండ తొలి పార్లమెంటు సభ్యుడు రావి నారాయణరెడ్డి 34వ వర్ధంతిని పురస్కరించుకొని కందుకూర్ మండల కేంద్రంలో నవయుగ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. భూమి కోసం, భుక్తి కోసం ప్రజలను ఏకం చేసిన ఆశాజ్యోతి రావి నారాయణరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాజు, చెన్నయ్య, విష్ణు, శ్రీకాంత్, గిరి, మనోహర్, అనిల్, రాకేష్, పాండు, బాలరాజ్, నవీన్, నరేష్, కృష్ణ, ప్రవీణ్ తదితర నవయుగ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# చెట్లను పెంచండి ప్రాణదాతలు కండి

-లక్ష్మీ నివాస్ పిలుపు

తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు మీసాల లక్ష్మి నివాస్ జన్మదిన వేడుకలు





**మహేశ్వరం,సెప్టెంబర్ 10(నీలగిరి ఎక్స్ ప్రెస్):**

తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ టిఎస్-ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షులు మీసాల లక్ష్మీ నివాస్ జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ జూనియర్ కళాశాల, రాజేంద్రనగర్‌లో చెట్లు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ అధ్యాపకులు, విద్యార్థులు, విద్యార్థి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరి బాధ్యత ఎంతో ముఖ్యమని, చెట్ల నాటకం భవిష్యత్ తరాలకు ఆక్సిజన్ ఇచ్చే గొప్ప బహుమానమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ పుట్టినరోజు సందర్భంగా కేకులు కట్ చేయడం కాకుండా, కనీసం ఒక చెట్టును నాటాలని ఈ కార్యక్రమం ద్వారా సందేశం ఇచ్చారు. పచ్చదనమే ప్రాణాధారం అని చెబుతూ, ఇలాంటి మంచి కార్యక్రమాలు మరింతగా జరగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిఎస్ఎస్ఓ రాష్ట్ర అధికార ప్రతినిధి మానాజీపేట్ రమేష్ గౌడ్. మీసాల వంశీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్. రేవంత్ గౌడ్ కడ్తాల్ మండల అధ్యక్షులు. లక్ష్మణ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు రాష్ట్ర కమిటీ కళాశాల ప్రిన్సిపల్ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎలిగేడు ఫోటో వీడియో వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక



**ఎలిగేడు, సెప్టెంబర్ 10(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

ఎలిగేడు మండలంలో ఫోటో, వీడియో వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు జిల్లా అధ్యక్షులు పోగుల విజయకుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షునిగా ముంజంపల్లి శ్రావణ్, ప్రధాన కార్యదర్శిగా వాకిటి సంతోష్ కుమార్, కోశాధికారిగా కొంక శ్రీనివాస్, ఉపాధ్యక్షునిగా ముంజంపల్లి మహేందర్ లు ఎన్నికయ్యారు. నూతన అధ్యక్షుడు శ్రావణ్ మాట్లాడుతూ"ఫోటోగ్రాఫర్ల అభివృద్ధి కోసం ముందుండి పనిచేస్తాను. పలు స్వచ్ఛంద సేవా కార్యక్రమాల్లో కూడా పాల్గొంటాను" అని పేర్కొన్నారు. అనంతరం 30 సంవత్సరాల అనుభవం కలిగిన ఫోటో వీడియో గ్రాఫర్లకు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ సలహాదారుడు కట్ల తిరుపతి, జిల్లా ఉపాధ్యక్షులు భూసారపు విజయకుమార్ గౌడ్, వివిధ గ్రామాల ఫోటోగ్రాఫర్లు పాల్గొని సంఘ ఐక్యతకు మద్దతు తెలిపారు.

# షిరిడి మహాక్షేత్ర యాత్రకు బయల్దేరిన కరీంనగర్ సాయి భక్త భజన మండలి బృందం

**కరీంనగర్, సెప్టెంబర్ 10(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

కరీంనగర్ ఆదర్శనగర్‌కు చెందిన శ్రీ షిరిడి సాయి భక్త భజన మండలి మరియు చొప్పదండి భజన మండలి సభ్యులు దాదాపు 300 మంది భక్తులతో కలిసి షిరిడి మహాక్షేత్ర యాత్రకు ఘనంగా బయలుదేరారు. భక్తి, భజన, ఆధ్యాత్మిక సేవ అనే నాలుగు ప్రధాన ఆశయాలతో 12 సంవత్సరాల క్రితం ఏర్పడిన ఈ మండలి ఇప్పటివరకు 950 ఇంటింటా సత్సంగ భజనలు నిర్వహించి, సాయి తత్వాన్ని ప్రజల్లోకి చేర్చడంలో విశేష కృషి చేసింది. ఈ యాత్రలో నాలుగు రోజుల పాటు భజన, శక్తిపీఠాల సందర్శన, అన్నదాన కార్యక్రమాలు, బ్లాంకెట్ల పంపిణీ, పల్లకి సేవ ఉత్సవం వంటి కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. మొదటి రోజు గురువారం సాయి సన్నిధానంలో భజన, రెండో రోజు సప్త శృంగేరి, త్రయంబకేశ్వర్ శక్తిపీఠాల సందర్శన, మూడో రోజు బియ్యం, గోధుమలు, బ్లాంకెట్ల పంపిణీ, సాయంకాలం పల్లకి సేవ, చివరి రోజు భీమశంకర్ దర్శనం అనంతరం సోమవారం తిరిగి కరీంనగర్ చేరుకోనున్నారు. ఈ యాత్రను భక్త భజన మండలి వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి నలమాచు చంద్రశేఖర్ నేతృత్వంలో నిర్వహిస్తున్నారు. బృందంలో నలమాచు రాణి, చిట్టిమల్ల కొండయ్య, స్వర్ణలత, నలమాచు మనోహర్, రాధ, రామిడి శ్రీధర్, మమత, విశ్వనాథుల శ్రీనివాస్, దగ్గుల మధుసూదన్, శ్రీరాముల రాము, మద్దెల అంజన్న, బండ సాగర్, నాగలక్ష్మి, ఆర్ఎస్పి రెడ్డి, శశికళ, సంపత్ కుమారి, దయాసాగర్, దండ లింగన్న, లావణ్య తదితరులు పాల్గొన్నారు. ఈ బృందం కరీంనగర్, చొప్పదండి, జూలపల్లి, నిజామాబాద్, గంగాధర్ ప్రాంతాల నుంచి చేరింది.

# లోక్ అదాలత్ నేపథ్యంలో పోలీస్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్

-కమీషనర్ సూచనలు



**కరీంనగర్, సెప్టెంబర్ 10(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ కేంద్రంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో సెప్టెంబర్ 13న జరగబోయే లోక్ అదాలత్ నేపథ్యంలో బుధవారం అన్ని పోలీస్ స్టేషన్ల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం ఐపీఎస్ అధికారులతో కేసుల పరిష్కారంపై సమీక్ష నిర్వహించారు. స్టేషన్ల వారీగా రాజీపడే అవకాశమున్న పెండింగ్ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. రానున్న లోక్ అదాలత్‌లో వీటిని పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు. సైబర్ నేరాలపై ప్రత్యేక దృష్టి సారించిన కమీషనర్, బాధితులు వెంటనే సమాచారం అందిస్తే తస్కరించబడిన సొమ్మును పుట్ హోల్డ్ ద్వారా నిలిపివేసి, కోర్టుల ద్వారా తిరిగి బాధితులకు అందించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సైబర్ క్రైమ్ కేసుల్లో బాధితులకు న్యాయం జరిగేలా వ్యవస్థను మరింత ప్రభావవంతంగా అమలు చేయాలని సూచించారు.డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను త్వరగా డిస్పోజ్ చేయాలని, ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని కమీషనర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ, ఏసీపీ శ్రీనివాస్, సీసీఆర్బీ ఇన్స్పెక్టర్లు సరిలాల్, తిరుమల్, అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్‌హెచ్‌ఓలు, సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ బలోపేతానికి కృషి చేయాలి

మాజి ఎంపీ డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ , తుళ్ళ వీరేందర్ గౌడ్





**యాచారం,సెప్టెంబర్ 10 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**

బీజేపీ బలోపేతా నికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని బిజెపి తెలంగాణ రాష్ట్ర నూతనంగా ఉపాధ్యక్షులు మాజి ఎంపీ డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ , మరియు బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శితుళ్ళ వీరేందర్ గౌడ్ అన్నారు. బిజెపి తెలంగాణ రాష్ట్ర కమిటీ లో నూతనంగా ఉపాధ్యక్షులు నియమించబడిన మాజి ఎంపీ డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ ని , మరియు ప్రధాన కార్యదర్శి గా నియమించబడిన తుళ్ళ వీరేందర్ గౌడ్ ను మర్యాపూర్వకంగా వారి నివాసంలో బిజెపి యాచారం మండల పార్టీ అధ్యక్షులు జరుపుల విజయ్ నాయక్ ఆధ్వర్యంలో యాచారం మండలం బీజేపీ నాయకుల తో కలిసి ఘనంగా సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సంధ్బంగా వారు మాట్లాడుతూ...కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి ఎలా తీసుకెళ్లాలి, పార్టీ బలోపేతం దిశగా కార్యకర్తలు నాయకులు కృషి చేయాలని ...బీజేపీ మోదీ నాయకత్వంలో సాధించిన విజయాలను, ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లాలన్నారు. ఈకార్యక్రమం లో బిజెపి సీనియర్ నాయకులు గోగికర్ రమేష్ , మాజి సర్పంచ్ ఆంబోజి జగదీష్ యాదవ్ , బిజెపి మాజి మండల అధ్యక్షులు తాంద్ర రవీందర్ , బీజేవైఎం జిల్లా నాయకులు గొరిగే బీరప్ప , మండల అధికార ప్రతినిధి సాటు మల్లేష్,ఓబీసీ మోర్చా, ఎస్సి మోర్చా అధ్యక్షులు పల్లపు నరేష్,గడ్డం దయాకర్ ,యువమోర్చ ప్రధాన కార్యదర్శి కొండాపురం నాగరాజు, నాయకులు విరబొమ్మల శ్రీనివాస్ గుప్త, కుంచారం సందీప్ రెడ్డి, జపాలా నర్సింహా, జపాలా శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ఇంజన్‌లో మంటలు రేగి ఆటో ట్రాలీ దగ్ధం

**చౌటుప్పల్, సెప్టెంబర్ 10(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

యాదాద్రి జిల్లా చౌటుప్పల్ మండలంలోని దండు మాల్కాపురం బుర్రోళ్ళగూడెం స్టేజీ సమీపంలో జాతీయ రహదారిపై బుధవారం ఉదయం పాత పేపర్లతో వెళ్తున్న ఆటో అగ్నికి ఆహుతైంది. ఈ ఘటనపై చౌటుప్పల్ ఎస్సై ఎస్.కృష్ణమల్ స్పందిస్తూ వివరించారు. పెద్ద అంబర్‌పేట గ్రామానికి చెందిన జడి నాగరాజు తన ఆటోలో పాత పేపర్లు లోడ్ చేసుకొని విజయవాడ వైపు వెళ్తుండగా బొర్రోళ్ళగూడెం సమీపంలో ఇంజన్ నుంచి మంటలు రావడం గమనించి అప్రమత్తమయ్యాడు. వెంటనే ఆటోను నిలిపివేసి దూకడంతో ప్రాణాపాయం తప్పింది. అయితే ఆటోలో పేపర్లు ఉండటంతో మంటలు వేగంగా వ్యాపించి వాహనం పూర్తిగా దగ్ధమైంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై తెలిపారు. ఈ ఘటనతో రహదారిపై ప్రయాణికులు కొంతసేపు భయాందోళనకు గురయ్యారు.



## యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్
# స్కూల్ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి..

-మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి
-పనులు సమాంతరంగా జరిగేలా చూసుకుంటూ పనుల్లో ఇంకా వేగం పెంచాలి..
-రాష్ట్రంలోనే ఆదర్శంగా నల్లగొండ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం ఉండాలి



**నల్లగొండ ,సెప్టెంబర్ 10 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
నల్లగొండ జిల్లా కేంద్రంలో నిర్మాణంలో ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పనులను బుధవారం నాడు రాష్ట్ర రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆకస్మికంగా పరిశీలించారు..పనుల పురోగతిపై ఆరా తీశారు 25 ఎకరాల్లో అధునాతన హంగులతో,ప్రపంచ స్థాయి ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మిస్తున్నామని మంత్రి అన్నారు..అందులో 1 లక్ష 10వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో అకడమిక్,అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్స్ నాలుగు బ్లాకులుగా నిర్మిస్తున్నామని అన్నారు.. దీంతో పాటు స్టాఫ్ క్వార్టర్స్,డైనింగ్ హాల్,ఇతర నిర్మాణ పుట్టింగ్స్ పనులు సమాంతరంగా జరిగేలా చూసుకుంటూ పనుల్లో ఇంకా వేగం పెంచాలనీ నిర్మాణ సంస్థను ఆదేశించారు. ఎంతో మంది పేద విద్యార్థులకు కార్పోరేట్ స్థాయి నాణ్యమైన విద్య అందించేందుకు ఈ రెసిడెన్షియల్ స్కూల్ దోహదపడనుందని దాన్ని దృష్టిలో ఉంచుకొని నిర్మాణం జరగాలన్నారు.. ఒకటో బ్లాక్ మొదటి స్లాబ్ అక్టోబర్ చివరి నాటికంటే ముందే పూర్తయ్యేలా పనిచేయాలని,రాష్ట్రంలోనే నల్లగొండ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం ఆదర్శంగా ఉండాలని,అందుకు అనుగుణంగా అధికారులు,వర్క్ ఏజెన్సీ మనసుపెట్టి పనిచేయాలని మంత్రి సూచించారు. 9 నెలల నిర్ణీత గడువులోగా నిర్మాణ పనులు పూర్తి చేయాలనీ మంత్రి స్పష్టం చేశారు.

## జ్యోతిబా పూలే కూడలి సుందరీకరణకు శంఖుస్థాపన



**కరీంనగర్, సెప్టెంబర్ 10(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీ ప్రధాన ద్వారం వద్ద ఉన్న జ్యోతిబా పూలే కూడలి సుందరీకరణ పనులకు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ శంఖుస్థాపన చేశారు. 15 లక్షల సుడా నిధులతో ఈ పనులు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ"గత కాంగ్రెస్ ప్రభుత్వంలో శ్రీధర్ బాబు మంత్రిగా పూలే విగ్రహానికి మంజూరు ఇచ్చారు. ఇప్పుడు విగ్రహ చుట్టూ సుందరీకరణ చేసి గౌరవించుకోవాల్సిన బాధ్యత మనపై ఉంది. స్థానిక నాయకులు, పూలే అభిమానులు ఎప్పటి నుంచో దీనిని కోరుతున్నారు. యూనివర్సిటీ ప్రధాన ద్వారం వద్ద ఉండటంతో హామీ మేరకు పనులు చేపట్టాం" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో దన్న సింగ్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, ఎండి చాంద్, మల్లికార్జున్, వరాల నర్సింగం, అస్థాపురం తిరుమల, ఊరడి లత, సుతారి లచ్చన్న, నాగి అశోక్, స్వప్న, శ్రీధర్ రెడ్డి, కిరణ్ రెడ్డి, పెరుక రాజేందర్, వెంకన్న, బూర్గుపల్లి రవీందర్, పిట్టల నర్సయ్య, పిఎల్ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## పోక్సో కేసుల పరిష్కారానికి రివ్యూ సమావేశం




**కరీంనగర్, సెప్టెంబర్ 10(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కరీంనగర్ జిల్లా న్యాయ సేవ సదన్ భవనంలో బుధవారం పోక్సో చట్టం పరిధిలో ఉన్న పెండింగ్ కేసుల పరిష్కారం కోసం రివ్యూ సమావేశం నిర్వహించారు. రాష్ట్ర న్యాయ సేవ సంస్థ హైదరాబాద్ ఆదేశాల మేరకు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి-కమ్-జిల్లా న్యాయ సేవ సంస్థ చైర్మన్ శివ కుమార్ గారి సూచనలతో ఈ సమావేశం జరిగింది. మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి డి. వెంకటేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో, చిన్నారులపై లైంగిక వేధింపులను అరికట్టేందుకు, కేసుల పరిష్కారాన్ని వేగవంతం చేయాల్సిన అవసరాన్ని ఆయన వివరించారు. పోలీసు అధికారులు, భరోసా కేంద్ర ప్రతినిధులు, చైల్డ్ వెల్ఫేర్ అధికారులు, జిల్లా బాల సంక్షేమ అధికారి, సీడబ్ల్యూసీ చైర్‌పర్సన్, సఖి కేంద్ర ప్రతినిధులు తదితరులకు స్పష్టమైన సూచనలు చేశారు. సీనియర్ సివిల్ న్యాయమూర్తి-కమ్-జిల్లా న్యాయ సేవ సంస్థ కార్యదర్శి కె. వెంకటేష్ మాట్లాడుతూ"చిన్నారులపై జరుగుతున్న లైంగిక వేధింపులను అరికట్టేందుకు గ్రామ స్థాయిలో అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలి. బాధితులకు న్యాయం జరిగేలా చట్టపరమైన సహాయం అందించాలి" అని పేర్కొన్నారు.ఈ సమావేశంలో జూనియర్ సివిల్ న్యాయమూర్తి- కమ్-జువెనైల్ జస్టిస్ బోర్డు చైర్‌పర్సన్ డి. ప్రీతి, డీసీపీఓ పర్వీన్, సీడబ్ల్యూసీ చైర్‌పర్సన్ ఎస్. ధనలక్ష్మి, జువెనైల్ జస్టిస్ బోర్డు సభ్యులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్, పోలీసు అధికారులు, భరోసా కేంద్ర ప్రతినిధులు పాల్గొన్నారు.

## మహమ్మదాపూర్‌లో చాకలి ఐలమ్మ వర్ధంతి



**హుస్నాబాద్, సెప్టెంబర్ 10(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
హుస్నాబాద్ నియోజకవర్గంలోని మహమ్మదాపూర్ గ్రామపంచాయతీ ఆవరణంలో చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి వేడుకలు మడేలేశ్వర రజక సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షుడు సంఘ శ్రీధర్ మాట్లాడుతూ భూమికోసం పోరాడిన ఐలమ్మను బడుగు వర్గాలు ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. నామినేటెడ్ పదవుల్లో రజక వర్గాలకు ప్రాధాన్యం కల్పించాలని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో సంఘ రాజయ్య, కొమురయ్య, వెంకటేష్, రమేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సమీక్షా సమావేశం

గర్భిణీ స్త్రీల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి



**కరీంనగర్, సెప్టెంబర్ 10(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కరీంనగర్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ అధ్యక్షతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆశా ఫెసిలిటేటర్లతో సమీక్షా సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూప్రతి గర్భిణీ స్త్రీ మొదటి కాన్పు కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రావాలని ప్రోత్సహించాలన్నారు. సాధారణ ప్రసవాల సంఖ్య పెంచేందుకు గైనకాలజీ వైద్యుల ద్వారా ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, సిజేరియన్ డెలివరీల వల్ల కలిగే అనారోగ్య సమస్యలు గురించి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించాలన్నారు.ఆరోగ్య మహిళ క్యాంపుల ద్వారా 100 శాతం స్క్రీనింగ్ పూర్తి చేసి, అవసరమైతే రిస్క్రీనింగ్ చేయాలన్నారు. 30 ఏళ్లు పైబడిన మహిళలకు బిపి, షుగర్ పరీక్షలు నిర్వహించి, ప్రభుత్వ మందులు ఉచితంగా అందించాలన్నారు. తక్కువ బరువు పిల్లలు, పోషకాహార లోపం ఉన్న పిల్లలను గుర్తించి పునరావాస కేంద్రాలకు పంపేందుకు ఆర్‌బిఎస్‌కే, 102 వాహనాలను వినియోగించాలన్నారు.ఇన్‌పేషెంట్ చికిత్స అందించినప్పుడే పిహెచ్‌సీ డెలివరీలు పెరుగుతాయని, అందుకు సూపర్వైజర్ సిబ్బంది శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో డాక్టర్ సుధా, డాక్టర్ ఉమాశ్రీ, డాక్టర్ సాజిద్, డాక్టర్ సనా జవేరియా, డెమో రాజగోపాల్, విమల, స్వామి శ్రీనివాసులు, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి సైన్స్ సెమినార్‌లో విద్యార్థుల ప్రతిభా ప్రదర్శన



**కరీంనగర్, సెప్టెంబర్ 10(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కరీంనగర్ జిల్లా సైన్స్ మ్యూజియంలో సెప్టెంబర్ 10న "క్వాంటమ్ యుగం ప్రారంభమైందిఅవకాశాలు మరియు సవాళ్లు" అనే అంశంపై జిల్లా స్థాయి సైన్స్ సెమినార్ ఘనంగా నిర్వహించబడింది. జిల్లాలోని 93 పాఠశాలల నుండి 93 మంది విద్యార్థులు పాల్గొని తమ శాస్త్రీయ ప్రతిభను ప్రదర్శించారు. ఈ సందర్భంగా జిల్లా సైన్స్ అధికారి చాడ జయపాల్ రెడ్డి మాట్లాడుతూ, ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థి సెప్టెంబర్ 18న హైదరాబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయి సెమినార్‌కు ఎంపికవుతారని తెలిపారు.సెమినార్‌లో జిల్లా క్వాలిటీ కోఆర్డినేటర్ కర్రా అశోక్ రెడ్డి, జిల్లా ప్లానింగ్ కోఆర్డినేటర్ మిలుకూరి శ్రీనివాస్, డిసిఇబి కార్యదర్శి భగవంతయ్య, టాస్ కోఆర్డినేటర్ నాగేశ్వర్ రావు పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. ఫిజిక్స్ జూనియర్ లెక్చరర్లు గంగారెడ్డి, రవి జడ్జీలుగా వ్యవహరించి విద్యార్థుల ప్రదర్శనలను సమీక్షించారు.ఈ పోటీల్లో తెలంగాణ మోడల్ స్కూల్ రుక్మాపూర్‌కు చెందిన ఏ. గౌతమ్ ప్రథమ స్థానం, ఆల్ ఫోర్స్ హై స్కూల్‌కు చెందిన మీసాల శ్రీహిత ద్వితీయ స్థానం, భగవతి హై స్కూల్‌కు చెందిన ఎన్. సుశీల్ కుమార్ తృతీయ స్థానం సాధించారు.

## హుస్నాబాద్‌లో విశ్రాంతి ఉద్యోగుల సంఘ సర్వసభ్య సమావేశం




**హుస్నాబాద్, సెప్టెంబర్ 10(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలోని విశ్రాంతి ఉద్యోగుల సంఘ భవనంలో రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగుల సంఘం హుస్నాబాద్ శాఖ ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు అమ్మిన చంద్రారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై, ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వానికి డిమాండ్లు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ"ఎంప్లాయ్ హెల్త్ స్కీం పథకాన్ని వెంటనే అమలు చేయాలి. పెండింగ్‌లో ఉన్న డి.ఏ.లను విడుదల చేయాలి. పిఆర్సి నివేదిక తెప్పించి అమలు పరచాలి. రిటైర్డ్ ఉద్యోగుల బెనిఫిట్స్ చెల్లించాలి. ఉద్యోగుల ఇతర అంశాలను త్వరలో పరిష్కరించాలి" అని ప్రభుత్వాన్ని కోరారు.అనంతరం 2025-28 సంవత్సరానికి నూతన కమిటీని ఎన్నికల అధికారి ఆర్. రాజిరెడ్డి ఆధ్వర్యంలో ప్రశాంత వాతావరణంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా టి. రాజగోపాల్ రావు, జనరల్ సెక్రటరీగా బి. లక్ష్మారెడ్డి, ఆర్థిక కార్యదర్శిగా జి. చంద్రమౌళి, అసోసియేట్ అధ్యక్షులుగా ఎల్. కిషన్ నాయక్, ఉపాధ్యక్షులుగా పి. వెంకటయ్య, కే. శశికళ, సంయుక్త కార్యదర్శిగా ఎస్.ఆర్. సంధ్యావళి, ఆర్గనైజేషన్ కార్యదర్శిగా వి. సుదర్శన స్వామి, ప్రచార కార్యదర్శిగా ఎస్. వెంకట్రాజం, జిల్లా కౌన్సిలర్‌గా కోటి చింతల రవీందర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## నాగర్‌కర్నూలులో ఉచిత స్పీచ్ & హియరింగ్ క్యాంప్

-ప్రశాంతి స్పీచ్ క్లినిక్ ఆధ్వర్యంలో

**నాగర్‌కర్నూలు, సెప్టెంబర్ 10(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
జిల్లా కేంద్రంలోని ప్రశాంతి స్పీచ్ & హియరింగ్ క్లినిక్, హెచ్.పీ గ్యాస్ ఆఫీస్, నల్లవెల్లి రోడ్ వద్ద శనివారం ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు ఉచిత స్పీచ్ మరియు హియరింగ్ వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు సీనియర్ ఆడియాలజిస్ట్ ప్రశాంతి కందుకూరి ఒక ప్రకటనలో తెలిపారు. వినికిడి, మాటల సమస్యలతో బాధపడుతున్న చిన్నపిల్లలు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ముందస్తు నమోదు కోసం 9059603754, 8555919530 నెంబర్లకు ఫోన్ చేయాలని కోరారు.

## కేసీఆర్ కుటుంబంపై కాంగ్రెస్ నేత గజ్జల కాంతం తీవ్ర విమర్శలు



**కరీంనగర్, సెప్టెంబర్ 10(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కరీంనగర్ డిసిసి కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గజ్జల కాంతం మాట్లాడుతూ, కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై సిబిఐ విచారణ జరిపి కేసీఆర్‌ను తీహార్ జైలుకు పంపాలని డిమాండ్ చేశారు. లక్షా 15 వేల కోట్ల రూపాయలు దోచుకున్నారని ఆరోపించారు.జస్టిస్ గోష్ కమిషన్ నివేదిక ప్రకారం, ప్రాజెక్టు ఖర్చు 35 వేల కోట్లు మాత్రమే కాగా, కేసీఆర్ ప్రభుత్వం 1.5 లక్షల కోట్లు చూపిందని, అవినీతికి పాల్పడినట్లు స్పష్టమైందన్నారు. హరీష్ రావు, కవిత, సంతోష్ రావుకేసీఆర్ కుటుంబ సభ్యులుఇసుక మాఫియా, హరితహారం, విదేశీ పెట్టుబడుల పేరుతో వేల కోట్ల రూపాయలు దోచుకున్నారని ఆరోపించారు.తెలంగాణ ఉద్యమంలో యువత బలిదానం చేసినా, కేసీఆర్ కుటుంబానికి పదవులు, ఆస్తులు వచ్చాయని, రాష్ట్రం మాత్రం అప్పుల పాలు అయిందని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి న్యాయబద్ధంగా పని చేస్తూ సిబిఐ విచారణకు వేదికను అందించారని తెలిపారు.

## అంబేద్కర్ స్టేడియంలో ఎస్‌జిఎఫ్ మండల స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం



**కరీంనగర్, సెప్టెంబర్ 10(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కరీంనగర్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ స్టేడియంలో కరీంనగర్ రూరల్ మండల స్థాయి ఎస్‌జిఎఫ్ క్రీడా పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈరోజు అండర్ 14 మరియు 17 బాలికల విభాగాల్లో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను మండల విద్యాధికారి కే. రవీందర్ అధ్యక్షతన, జిల్లా క్రీడల మరియు యువజన అధికారి శ్రీనివాస గౌడ్, జిల్లా ఎస్‌జిఎఫ్ కార్యదర్శి వేణుగోపాల్, మండల కార్యదర్శి రమేష్ ముఖ్య అతిథులుగా ప్రారంభించారు. ప్రతిభ ఆధారంగా విద్యార్థులను జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పి.డి.లు సౌజన్య, స్వాతి, శ్రీనివాస్, సంతోష్, అశోక్, గౌతంరెడ్డి, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## కొలనూరులో ఫర్టిలైజర్ గోదాం ప్రారంభం

### నానో యూరియాపై అవగాహన కల్పించిన ఎమ్మెల్యే విజయరమణ



**ఓదెల, సెప్టెంబర్ 10(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఓదెల మండలం కొలనూరు గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పొత్కపల్లి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫర్టిలైజర్ గోదాంను బుధవారం పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రైతులకు తగిన యూరియా అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, రాజకీయాలు పక్కన పెట్టి రైతు సంక్షేమం కోసం పని చేయాలని అన్నారు. బీఆర్ఎస్ నాయకులు చెప్పులు లైన్‌లో పెడుతూ ప్రజలను మభ్యపెడుతున్నారని, ప్రజలు అన్నీ గమనిస్తున్నారని విమర్శించారు. కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి, ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో బీజేపీ ఎంపీలు పోరాడి రాష్ట్రానికి యూరియా అందించారని తెలిపారు.రైతులకు నానో యూరియాపై అవగాహన కల్పిస్తూ, ఇది పంటలకు మంచి ఫలితాలు ఇస్తుందని, మొక్కలపై పిచికారీ చేయడం వల్ల చీడ పురుగులు తగ్గుతాయని వివరించారు. స్థానిక సంస్థలలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగిరేలా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఓదెల మండల కాంగ్రెస్ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి, గోపు నారాయణ రెడ్డి, ఢిల్లీ శంకర్, బైరి రవి, మల్లన్న, జైపాల్ రెడ్డి, గుండేటి ఐలయ్య, ఇతర డైరెక్టర్లు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కమాన్ పూర్‌లో బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశయికాంగ్రెస్ హామీలపై విమర్శలు



**కమాన్ పూర్, సెప్టెంబర్ 10(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మంథని నియోజకవర్గంలోని కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ తాటికొండ శంకర్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీలు, 420 హామీలు ప్రజలను మోసం చేశాయని, 100 రోజుల్లో అమలు చేస్తామని చెప్పిన హామీలపై ఇప్పటికీ స్పష్టత లేదని విమర్శించారు. మంథని అభివృద్ధి బీఆర్ఎస్ నేత పుట్ట మధు ఆధ్వర్యంలోనే జరిగిందని, జూలపల్లి గ్రామంలో రోడ్లు, కమ్యూనిటీ హాల్, పుట్ట లింగమ్మ ట్రస్ట్ ద్వారా పేదవారికి సహాయం అందించారని తెలిపారు. కాంగ్రెస్ నాయకులు మాఫియాల ద్వారా సంపాదిస్తున్నారని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెప్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో అనవైన దేవేందర్, బొమ్మగాని అనిల్ గౌడ్, మేకల సంపత్ యాదవ్, కొట్టె భూమయ్య, గుర్రం లక్ష్మీమల్లు, వినోద్ కుమార్, అనవేన కొండయ్య, రాచకొండ రవి, బోయిని బాలకృష్ణ, సాగర్ల పవన్, అల్లి సురేష్, బర్ల శీను, బర్ల విజయ్ కుమార్, ఆడెపు రాజేశం తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల మౌలిక సదుపాయాలపై అవగాహన



**హుస్నాబాద్, సెప్టెంబర్ 10(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
హుస్నాబాద్ నియోజకవర్గంలో జాతీయ స్వచ్ఛ ఏవం హరిత్ విద్యాలయ రేటింగ్ కార్యక్రమం కింద పాఠశాలల మౌలిక సదుపాయాల పనితీరును అంచనా వేయడానికి శిక్షణ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. మండల వనరుల కేంద్రంలో జరిగిన ఈ కార్యక్రమంలో అన్ని యాజమాన్యాల పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.మండల విద్యాధికారి శ్రీమతి బండారి మనీల ఆధ్వర్యంలో జరిగిన ఈ శిక్షణలో నీరు, టాయిలెట్లు, చేతులు కడుక్కోవడం, నిర్వహణ, ప్రవర్తన మార్పు, మిషన్ లైఫ్ వంటి ఆరు అంశాలపై నిర్మాణాత్మక డేటా సేకరణకు ఎలా ఉపయోగపడుతుందో వివరించారు. రిసోర్సు పర్సన్ దేవసాని సంపత్ రెడ్డి, సిఆర్పిలు పోలుస్వామి, జ్యోత్స్న, స్వప్నలు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు వేణు కుమార్, మహేందర్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్‌లో ఉపరాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్‌కు బీజేపీ అభినందనలు



**హుస్నాబాద్, సెప్టెంబర్ 10(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
హుస్నాబాద్ పట్టణంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో భారత ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన సిపి రాధాకృష్ణన్ గారికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా బీజేపీ నేతలు ఆయన విజయం దేశానికి గౌరవంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు బొమ్మగాని సతీష్, హుస్నాబాద్ మండల అధ్యక్షుడు భూక్య సంపత్ నాయక్, మాజీ మండల అధ్యక్షులు వెల్దండి రాజేంద్రప్రసాద్, భూతగడ్డపు బాలరాజు, సీనియర్ నాయకులు బొల్లి శ్రీనివాస్, బైరి అరుణ్, పూదరి కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు. బూత్ అధ్యక్షులు, పట్టణ నాయకులు, యువజన ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై అభినందనలు తెలిపారు. సిపి రాధాకృష్ణన్ గారు 152 ఓట్ల మెజార్టీతో ఉపరాష్ట్రపతిగా ఎన్నికై ఎన్డీయే తరపున ఘన విజయం సాధించారు.

## చాకలి ఐలమ్మ పోరాట పటిమ నేటికీ స్ఫూర్తిదాయకంసుడా చైర్మన్ నరేందర్ రెడ్డి



**కరీంనగర్, సెప్టెంబర్ 10(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
: తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ పోరాట పటిమ నేటికీ స్ఫూర్తిదాయకమని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. కరీంనగర్ కలెక్టరేట్ రోడ్డు చౌరస్తాలో ఉన్న ఐలమ్మ విగ్రహానికి ఆయన అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, జిల్లా అధికారులు, కుల సంఘాల ప్రతినిధులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ పెత్తందారి వ్యవస్థకు వ్యతిరేకంగా ఐలమ్మ ధైర్యంగా పోరాడారని, తన హక్కుల కోసం ఎలుగెత్తి నిలిచిన సాహస వీరనారి అని కొనియాడారు. ఆమె ఆశయాలను నేటి తరం అనుసరించాలని పిలుపునిచ్చారు. అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ ఐలమ్మ పోరాటం అనగారిన వర్గాల హక్కుల సాధనకు మార్గదర్శకమని, మహిళా శక్తికి ఆమె నిదర్శనమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి అనిల్ ప్రకాష్, రజక సంఘ నాయకులు కొత్తకొండ రాజయ్య, రాచకొండ నరేష్, కొత్తకొండ శ్రీనివాస్, పూసాల శ్రీకాంత్, పున్నం శ్రీనివాస్, రామడుగు సంపత్, పూసాల సంపత్, జంగాలపల్లి శంకర్, గూడ లక్ష్మి, దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## భూ పెత్తందారుల అరాచకాలకు ఎదిరించిన వీర వనిత చాకలి ఐలమ్మ

### -మాజీ మేయర్ సునీల్ రావు



**కరీంనగర్, సెప్టెంబర్ 10(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కరీంనగర్ నగరంలోని ప్రతిమ జంక్షన్ వద్ద చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకుడు, మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్రం కోసం జరిగిన పోరాట స్ఫూర్తిని ఆయన స్మరించుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన సునీల్ రావు మాట్లాడుతూ"భూ పెత్తందారులు, నైజాం పాలకుల అరాచకాలకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడిన చిట్యాల ఐలమ్మ తెలంగాణ తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీర వనిత. ఆమె చూపిన తెగువ భావి తరానికి స్ఫూర్తిదాయకం. ఇలాంటి మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలి" అని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమ పోరాట యోధుల వర్ధంతులు, జయంతులను ఘనంగా జరుపుకుంటూ వారి త్యాగాలను స్మరించుకోవాలని, యువత చాకలి ఐలమ్మ లాంటి యోధురాలిని ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.

## జగిత్యాలలో సాండ్ బజార్ ప్రారంభం

### -ప్రజలకు తక్కువ ధరలో ఇసుక అందుబాటులోకి



**జగిత్యాల, సెప్టెంబర్ 10(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
జగిత్యాల పట్టణంలోని వాణినగర్‌లో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ బుధవారం సాండ్ బజార్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రజలకు తక్కువ ధరలో, సులభంగా ఇసుక అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజన్ మేరకు సాండ్ బజార్‌లు ఏర్పాటు చేయడం జరిగిందని, దళారీ వ్యవస్థకు అడ్డుకట్ట పడుతుందని పేర్కొన్నారు. స్టాక్ పాయింట్ వద్ద రూ.800 చెల్లిస్తే ఇసుక నేరుగా ఇంటికే చేరేలా సదుపాయం కల్పించామని, లారీలు 24 గంటలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ఉన్న లబ్ధిదారులకు ఇసుక కొరత లేకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఇప్పటికే హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సాండ్ బజార్‌లు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని ఉదాహరించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, టిజిఎండిసి జనరల్ మేనేజర్ శ్రీనివాస్, అదనపు కలెక్టర్ బి.ఎస్. లత, ఆర్డీవో మధుసూదన్, ప్రాజెక్ట్ అధికారి వినయ్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## అక్కన్నపేటలో బీజేపీ ధర్నా

### మాట తప్పిన మంత్రిపై మండిపాటు

**అక్కన్నపేట, సెప్టెంబర్ 10(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
అక్కన్నపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బుధవారం బీజేపీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. మండల అధ్యక్షుడు రామంచ మహేందర్ రెడ్డి నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ ప్రభుత్వం హుస్నాబాద్, కోహెడ, అక్కన్నపేటను కరీంనగర్‌కు కలుపుతామని ఎమ్మెల్యే ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని 1000 రోజులు గడిచినా నెరవేర్చలేదని విమర్శించారు. వలసవాద మంత్రుల మొండి వైఖరిని నిరసిస్తూ, ప్రతి



గ్రామంలో ప్రజలే సమాధానం చెబుతారని నేతలు హెచ్చరించారు. కార్యక్రమంలో జనగామ అసెంబ్లీ కో కన్వీనర్ వేణుగోపాలరావు, జిల్లా కౌన్సిల్ సభ్యులు కర్ణకంటి నరేష్, చెరుకు సంపత్, మడక రవికుమార్, నూనావత్ మోహన్ నాయక్, గుగులోత్ తిరుపతి, మాజీ సర్పంచ్ సందవేనా కుమార్, మాలోత్ రాజ్ కుమార్, తీగల శ్రీనివాస్ గౌడ్, సంక్రె సంతోష్, కుంట సప్నారెడ్డి, ఆవుల కుమార్, బాబు రావు, జంగపల్లి శ్రీను, లక్పత్ నాయక్, జగదీశ్వర చారి, రైనా నాయక్, స్వామి, ప్రభాకర్ రెడ్డి, శ్రవణ్, మధు, రాజు, ప్రశాంత్, సంజీవ్ రెడ్డి, లింగాల యాదయ్య, బొడిగే ప్రవీణ్, చొప్పరి కుమార్, జంగపల్లి యాదగిరి, రాజన్ నాయక్, సమ్మన్నా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## యాచారం లో ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

**యాచారం సెప్టెంబర్ 10( నీలగిరి ఎక్స్ ప్రెస్)**
చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు యాచారం మండలం కేంద్రంలో భారత కమ్యూనిష్టు పార్టీ మార్క్సిస్టు (సి పి యం) పార్టీ యాచారం మండల కార్యదర్శి అలంపల్లి నర్సింహా ఆధ్వర్యంలో తెలంగాణ వీర నారీ చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా ఐలమ్మ విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సంధ్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ సాయుధ పోరాటం రజాకార్ల ఉద్యమం, భూస్వామ్య పెత్తందారుల విధానాలకు విరోచితంగా పోరాటాలు చేసిన ఘనత చాకలి ఐలమ్మదని



కొనియాడారు. ఐలమ్మ జీవిత చరిత్రను పాఠ్యాంశంలో చేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో , మండల కార్యవర్గ సభ్యులు పెండ్యాల బ్రహ్మయ్య, జంగయ్య, చందు నాయక్, మండల కమిటీ సభ్యులు యం.జే.వినోద్ కూమార్. తావునాయక్ , చెట్టమోని సత్యం, మండలి రాములు, భూషణ్, శ్రీశైలం, రాము, జంగయ్య, సత్తయ్య యాచారం శాఖ కార్యదర్శి యాదగిరి, మహేష్, మచ్చ జంగయ్య,అచ్చన నర్సింహా, వెంకటేష్, సాయిలు,రాము, తదితరులు పాల్గొన్నారు.

## బిజినెస్

# దిగివచ్చిన ఫ్యూచర్ గోల్డ్..
# తులానికి రూ.1.09లక్షల దిగువకు..!

పసిడి ధరలు గతంలో ఎన్నడూ లేనివిధంగా ఇటీవల పెరుగుతూ వస్తున్నాయి. ట్రంప్ టారిఫ్, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, డాలర్ బలహీన నేపథ్యంలో ఫ్యూచర్ మార్కెట్‌లో బంగారం ధరలు భారీగా పెరిగాయి. రోజు రోజుకు ధరలు పెరుగుతూ జీవితకాల గరిష్ఠాలకు చేరాయి. తాజాగా భారత్-అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందంపై ఆశలు, విదేశీ మార్కెట్లలో బలహీనంగా ఉండడంతో పెట్టుబడిదారులు లాభాల స్వీకరణకు మొగ్గ చూపారు. దేశీయ ఫ్యూచర్స్ మార్కెట్లో బంగారం ధరలు బుధవారం రికార్డు స్థాయి నుంచి దిగివచ్చాయి. తులం ధర రూ.1.09లక్షల దిగువకు చేరాయి. అమెరికాలో అంచనా వేసిన దానికంటే తక్కువ ఎంప్లాయిస్‌మెంట్ డేటా ప్రపంచంలోని యూఎస్ ఆర్థిక వ్యవస్థపై ఆందోళనలను రేకెత్తిస్తుందని నిపుణులు పేర్కొంటున్నారు.ఈ వారం చివరలో విడుదలకానున్న ద్రవ్యోల్బణ డేటాను పెట్టుబడిదారులు జాగ్రత్తగా పర్యవేక్షిస్తున్నారు. ఈ గణాంకాలు యూఎస్ ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేటు వైఖరిపై సూచనలు ఇస్తాయని భావిస్తున్నారు. అక్టోబర్ డెలివరీకి బంగారం



ఫ్యూచర్స్ ధర రూ.230 తగ్గింది. పది గ్రాములకు రూ.1,08,830కి చేరుకుంది. డిసెంబర్ డెలివరీకి సంబంధించిన గోల్డ్ ఫ్యూచర్స్ రూ.249 తగ్గి రూ.1,09,839కి తగ్గింది. కమోడిటీ మార్కెట్ నిపుణుల అభిప్రాయం ప్రకారం.. ఇటీవలి వరుస ర్యాలీల తర్వాత బంగారం ధరలు జీవనకాల గరిష్టానికి చేరాయి. విదేశీ మార్కెట్లలో బేరిష్ ట్రెండ్ మధ్య లాభాల స్వీకరణకు మదుపరులు మొగ్గుచూపగా.. ఇది బంగారం ధరలపై ఒత్తిడి తెస్తున్నది. ఇక అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత ప్రధాని నరేంద్ర మోదీతో చర్చలు జరిపేందుకు సిద్ధంగా ఉన్నానని వ్యాఖ్యానించిన నేపథ్యంలో ఇరుదేశాల మధ్య వాణిజ్య చర్చల్లో పురోగతి ఉంటుందని భావిస్తున్నారు. ట్రంప్ వ్యాఖ్యల నేపథ్యంలో ప్రధాని మోదీ 'ఎక్స్' పోస్ట్‌లో భారత్, యూఎస్ రెండుదేశాలు స్నేహితులని.. సహజ భాగస్వాములుగా పేర్కొన్నారు. మరో వైపు కామెక్స్ గోల్డ్ ఫ్యూచర్స్ ఔన్సుకు 3,679.02 డాలర్ల వద్ద స్థిరపడ్డాయి. ఈ సంవత్సరం ఇప్పటివరకు బంగారం ధరలు దాదాపు 40 శాతం పెరిగాయి. 2024లో 27 శాతం పెరుగుదలను నమోదు చేసిన తర్వాత ఔన్సుకు 3,700 మార్కును దాటయని ఆగ్‌మాంట్ పరిశోధన విభాగాధిపతి రెనిషా చైనాని తెలిపారు. సెంట్రల్ బ్యాంకుల ద్రవ్య విధానాలు, యూఎస్ డాలర్ బలహీనపడడం, ప్రపంచవ్యాప్తంగా సెంట్రల్ బ్యాంకులు భారీగా బంగారం కొనడం, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, ఆర్థిక ఆందోళనలు బంగారానికి డిమాండ్ పెంచాయన్నారు. యూఎస్ సెంట్రల్ బ్యాంక్ ద్రవ్య విధానం సమీప భవిష్యత్‌లో బంగారం ధరల సెంటిమెంట్‌పై బలమైన సంకేతాలను ఇచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు.

## రాణించిన ఐటీ, ఫైనాన్షియల్ షేర్లు..
## లాభాల్లో ముగిసిన మార్కెట్లు..!



దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం లాభాల్లో ముగిశాయి. ఐటీ, ఫైనాన్సియల్, రియాలిటీ షేర్లు రాణించాయి. ఆటో, మీడియా స్టాక్స్ లాభాల స్వీకరణకు దిగడంతో ఇంట్రాడేలో వచ్చిన లాభాలన్నీ ఆవిరయ్యాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 81,504.36 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 81,235.42 పాయింట్ల కనిష్టానికి చేరిన సెన్సెక్స్.. అత్యధికంగా 81,643.88 పాయింట్ల వరకు చేరింది. చివరకు 323.83 పాయింట్ల లాభంతో 81,425.15 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 104.5 పాయింట్లు పెరిగి 24,973.10 వద్ద ముగిసింది. బీఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు ఒక్కొక్కటి 0.7శాతం వరకు పెరిగాయి.నిఫ్టీలో భారత్ ఎలక్ట్రానిక్స్, విప్రో, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, బజాజ్ ఫైనాన్స్, టీసీఎస్ లాభాలను ఆర్జించాయి. అయితే, ఎంఅండ్ఎం, హీరో మోటోకార్ప్, బజాజ్ ఆటో, మారుతి సుజుకీ, టాటా మోటార్స్ నష్టపోయాయి. రంగాలవారీగా చూస్తే ఆటో ఇండెక్స్ ఒకశాతం, ఐటీ ఇండెక్స్ 2.6శాతం వృద్ధిని నమోదు చేసింది. పీఎస్‌యూ బ్యాంక్ ఇండెక్స్ 2.2శాతం, రియాలిటీ ఇండెక్స్ ఒకశాతం దాకా పెరిగింది. అపెక్స్ ఫ్రోజెన్ ఫుడ్స్ షేర్లు 16శాతం ర్యాలీ చేశాయి. అవంతి ఫీడ్స్ 15శాతం, కోస్టల్ కార్పొరేషన్ షేర్లు 20శాతం, గోకల్దాస్ ఎక్స్‌పోర్ట్స్ 4శాతం పెరిగాయి. వెల్స్పన్ లివింగ్ 8, అరవింద్ షేర్లు 4శాతం వృద్ధిని నమోదు చేశాయి.

# అనిల్ అంబానీకి మరో షాక్..
# ఈడీ కొత్త మనీలాండరింగ్ కేసు దాఖలు

ప్రముఖ వ్యాపారవేత్త, రిలయన్స్ గ్రూప్ చైర్మన్ అనిల్ అంబానీ కి మరో షాక్ తగిలింది. ఆయనపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కేసు నమోదు చేసింది. రూ.2,929 కోట్ల మోసం కేసు లో అనిల్ అంబానీపై ఈడీ కొత్త మనీలాండరింగ్ కేసు దాఖలు చేసింది.రూ.2,929.05 కోట్ల రుణ మోసం కేసులో అనిల్ అంబానీపై స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేంద్ర దర్యాప్తు సంస్థ సీబీఐ ఇటీవలే చర్యలు చేపట్టిన విషయం తెలిసిందే. అనిల్ అంబానీపై కేసు కూడా నమోదు చేసింది. ఈ కేసులో అంబానీకి చెందిన సంస్థలపై సీబీఐ ఇటీవలే సోదాలు చేపట్టిన విషయం తెలిసిందే. సీబీఐ దాఖలు చేసిన ఫస్ట్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్ ఆధారంగా తాజాగా ఈడీ చర్యలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. మరోవైపు రూ.3 వేల కోట్ల రుణ మోసం కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు అనిల్ అంబానీని



ఇప్పటికే విచారించిన విషయం తెలిసిందే.

# డెవెనేకు చివరి వరల్డ్ కప్..

## నలుగురు కొత్తవాళ్లకు ఛాన్స్..!

: రెండేళ్ల క్రితం పొట్టి వరల్డ్ కప్ గెలుపొందిన న్యూజిలాండ్ వన్డే ప్రపంచ కప్ వేటకు సిద్ధమైంది. వన్డే వరల్డ్ కప్ టోర్నీకి ఇంకా 20 రోజులే ఉండడంతో.. న్యూజిలాండ్ క్రికెట్ పటిష్టమైన స్క్వాడ్‌ను ప్రకటించింది. టీ20 వరల్డ్ కప్ అందించిన సోఫీ డెవినే కెప్టెన్‌గా 15 మందితో కూడిన బృందాన్ని ఎంపిక చేసింది. అయితే.. తొలిసారిగా నలుగురు కొత్తవాళ్లకు వరల్డ్ కప్ ఆడే అవకాశం కల్పించారు సెలెక్టర్లు. వీళ్లలో ఒకరు అన్‌క్యాప్డ్ ప్లేయర్ కాగా.. తక్కిన ముగ్గురు ఈ ఏడాదే అంతర్జాతీయ క్రికెట్‌లో అరంగేట్రం చేశారు.న్యూజిలాండ్ వరల్డ్ కప్ స్క్వాడ్‌లోని ఇంగ్లండ్ పర్యటనలో తొలి అంతర్జాతీయ మ్యాచ్ ఆడారు. లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ అయిన డెవాన్‌షైర్ 18 వికెట్లతో రాణించింది. ఆల్‌రౌండర్ అయిన తను బ్యాటుతోనూ చెలరేగి 266 రన్స్ కొట్టింది. ఇంగ్లిస్ బ్యాకప్ వికెట్ కీపర్‌గా చోటు దక్కించుకుంది. ఇక



ఇల్లింగ్ విషయానికొస్తే.. శ్రీలంక, ఇంగ్లండ్ ఏ జట్లపై వికెట్ల వేట కొనసాగించింది.న్యూజిలాండ్ స్క్వాడ్ : సోఫీ డెవినే(కెప్టెన్), సుజీ బేట్స్, ఎడెన్ కార్సన్, ఫ్లోరా డెవాన్‌షైర్, ఇజీ గేజ్, మ్యాడీ గ్రీన్, బ్రూకే హల్లిడే, బ్రీ ఇల్లింగ్, పాలీ ఇంగ్లీస్(వికెట్ కీపర్), బెల్లా జేమ్స్, జెస్ కేర్, మిలే కేర్, రోస్‌మెరీ మైర్, జార్జియా పిమ్మర్, లీ తహుహు.

**2000లో తొలిసారి**

కెప్టెన్ సోఫీ డెవినేతో పాటు సీనియర్ సుజీ బేట్స్‌కు ఇది ఐదో వన్డే వరల్డ్ కప్. లీ తుహుహుకు నాలుగోది కాగా.. మ్యాడీ గ్రీన్, మేలియా కేర్‌లు మూడోసారి వరల్డ్ కప్ బరిలో ఉన్నారు. డెవినే సారథ్యంలోనే సారథ్యంలోనే న్యూజిలాండ్ తొలిసారి టీ20 వరల్డ్ కప్ ఛాంపియన్‌గా అవతరించింది. కెరీర్లో చివరి వరల్డ్ కప్ ఆడుతున్న వెటరన్ ఆల్‌రౌండర్ వీడ్కోలు కానుకగా జట్టుకు ట్రోఫీ అందించాని భావిస్తోంది.కివీస్ జట్టు 2000లో తొలిసారి వన్డే వరల్డ్ కప్ ఛాంపియన్‌గా అవతరించింది. ఉత్కంఠగా సాగిన ఫైనల్లో ఆస్ట్రేలియాను ఓడించి టైటిల్ విజేతగా నిలిచింది. చివరిసారిగా వైట్‌ఫెర్న్ టీమ్ 2009లో ఫైనల్ ఆడింది. ఈసారి.. భారత్, లంక వేదికగా జరుగునున్న వరల్డ్ కప్‌లో అక్టోబర్ 1న డిఫెండింగ్ ఛాంపియన్ ఆసీస్‌తో న్యూజిలాండ్ తలపడనుంది.

# అభిషేక్ సిక్సర్ల మోత.. 4.3 ఓవర్లలోనే మ్యాచ్ ముగించిన భారత్

పదిహేడో సీజన్ ఆసియా కప్‌ను భారత జట్టు అదిరపోయేలా ఆరంభించింది. బ్యాటింగ్, బౌలింగ్ రెండు విభాగాల్లో దడ పుట్టిస్తూ యూఏఈ కి ముచ్చెమటలు పట్టించిన టీమిండియా.. ప్రత్యర్థులకు వణుకు పుట్టించే విజయంతో టోర్నీలో ఘనంగా శుభారంభం చేసింది. తొలుత కుల్దీప్ యాదవ్ (4-7), శివం దూబే(4-3)ల విజృంభణతో ప్రత్యర్థి 57కే పరిమితం అవ్వగా.. స్వల్ప ఛేదనలో ఓపెనర్ అభిషేక్ శర్మ(30) సిక్సర్లతో చెలరేగాడు. శుభ్‌మన్ గిల్(19 నాటౌట్) సైతం దంచేయడంతో%ా% 4.3 ఓవర్లలోనే జయభేరి మోగించింది. 9 వికెట్ల తేడాతో గెలుపొందిన టీమిండియా గ్రూప్ ఏ నుంచి పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలిచింది.డిఫెండింగ్ ఛాంపియన్ భారత్ ఆసియా కప్‌ను భారీ విజయంతో మొదలు పెట్టింది. టైటిల్ ఫేవరెట్‌గా బరిలోకి దిగిన టీమిండియా సంచలన బౌలింగ్ ప్రదర్శనతో ప్రత్యర్థికి దిమ్మతిరిగే షాకిచ్చింది. 58 పరుగుల ఛేదనలో ఓపెనర్ అభిషేక్ శర్మ తొలి బంతినే సిక్సర్‌గా మలిచాడు. ఆ తర్వాత బంతికి ఫోర్ బాదగా.. రెండో



ఓవర్లో శుభ్‌మన్ గిల్(19 నాటౌట్) ఫోర్, సిక్సర్ కొట్టడంతో చూస్తుండానే లక్ష్యం కరిగిపోయింది.జునైద్ సిద్ధిఖీ వేసిన నాలుగో ఓవర్లో సిక్సర్ రాబట్టిన అభిషేక్.. ఆ తర్వాత బంతికి ఔటయ్యాడు. అతడు వెనుదిరిగే సరికి టీమిండియా స్కోర్.. 48/1. విజయానికి పది పరుగులు మాత్రమే అవసరం కాగా.. క్రీజులోకి వచ్చిన కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ (7 నాటౌట్) ఎదుర్కొన్న మొదటి బంతినే స్టాండ్స్‌లోకి పంపాడు. నాలుగో ఓవర్ మూడో బంతిని గిల్ బౌండరీకి తరలించగా.. యూఏఈ జట్టు దారుణంగా ఓడిపోయింది.

**కుల్దీప్.. దూబే పడగొట్టారిలా**

టాస్ గెలిచి బౌలింగ్ తీసుకున్న టీమిండియా యూఏఈని స్వల్ప స్కోర్‌కే కట్టడి చేసింది. మొదట ప్రధాన పేసర్ జస్ప్రీత్ బుమ్రా ఓపెనర్ అలీషాన్ షరుఫు(22)ను ఔట్ చేసి జట్టుకు తొలి వికెట్ అందించాడు. దూకుడుగా ఆడుతున్న అతడిని యార్కర్ కింగ్ క్లీన్ బౌల్డ్ చేయడంతో.. 26వద్ద ఆతిథ్య జట్టు మొదటి వికెట్ కోల్పోయింది. కాసేపటికే బంతి అందుకున్న వరుణ్ చక్రవర్తి ముహమ్మద్ జొహైబ్(2)ను డగౌట్ చేర్చాడు. ఆ తర్వాత కుల్దీప్ యాదవ్ (4-7), శివం దూబే(4-3)లు మ్యాజిక్ చేశారు.చైనామన్ బౌలర్ కుల్దీప్ విజృంభణతో%ా% 9వ ఓవర్లో రాహుల్ చోప్రా(3), కెప్టెన్ ముహమ్మద్ వసీం(19), హర్షిత్ కౌశిక్(2)లు వెనుదిరిగారు. ఆ షాక్ నుంచి తేరుకునేలోపే అక్షర్ పటేల్(13-1), దూబేలు మరో ఎండ్ నుంచి వికెట్ల వేట సాగించారు. 13వ ఓవర్లో రెండు వికెట్లు తీసిన దూబే ప్రత్యర్థిని ఆలౌట్ అంచున నిలిపాడు. చివరి వికెట్‌గా వచ్చిన హైదర్ అలీ(1)ని కుల్దీప్ ఔట్ చేయగా 57కే యూఈఏ ఇన్నింగ్స్ ముగిసింది.

## స్పోర్ట్స్

# క్రికెటర్ పృథ్వీ షాకు కోర్టు జరిమానా

### యూట్యూబర్ సప్నాగిల్ వివాదం..



యూట్యూబర్ సప్నాగిల్ తో వివాదం కేసులో టీమ్‌ఇండియా క్రికెటర్ పృథ్వీ షాకు షాక్ తగిలింది. ఆయనకు కోర్టు ఫైన్ వేసింది. సప్నాగిల్ దాఖలు చేసిన పిటిషన్‌కు సమాధానం ఇవ్వకపోవడంతో కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. జూన్ 13న క్రికెటర్ తరఫున న్యాయవాదికి చివరి అవకాశం ఇచ్చినప్పటికీ.. ఆయన ఇంకా స్పందన దాఖలు చేయలేదని పేర్కొంది. ఈ మేరకు రూ.100 ఫైన్ కట్టాలని ముంబై దిండోషి సెషన్స్ కోర్టు ఆదేశించింది. అంతేకాదు, పృథ్వీ షాకు మరో అవకాశం కల్పిస్తూ.. తదుపరి విచారణ డిసెంబరు 16కి వాయిదా వేసింది.

**అసలేం జరిగిందంటే..?**

2023లో ఆంధేరి బార్‌లో పృథ్వీ షా, అతడి స్నేహితుడు అశిష్ యాదవ్‌లు తమతో గొడవ పడ్డారని.. ఇద్దరూ తమపై బేస్‌బాల్ బ్యాటుతో దాడి చేశారని సప్న గిల్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. అతడిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని కోరింది. కానీ, పోలీసులు పట్టించుకోలేదు. అయితే.. సప్న అనవసర రాద్ధాంతం చేస్తుందని, తనను కావాలనే ఇరికిస్తోందని షా సైతం ఆమెపై కంప్లైంట్ చేశాడు. దాంతో, సప్న ముంబై కోర్టును ఆశ్రయించింది.